

CMFRI శిక్షణా పుస్తకం సంఖ్య: 57/2025

# సముద్ర పంజర, నాచు మరియు చిప్పల సమైక్య పెంపకం

# INTEGRATING MUSSEL FARMING WITH SEA CAGE AND SEAWEED

## శిక్షణా పుస్తకం

**ICAR-Central Marine Fisheries Research Institute**
(Ministry of Agriculture and Farmers' Welfare, Govt. of India)
Post Box No. 1603, Ernakulam North P.O.,
Kochi - 682 018, Kerala, India

# సముద్ర పంజర, నాచు మరియు చిప్పల సమైక్య పెంపకం

**సంపాదకులు**

ఇందిర దివిపాల

జాస్మిన్ ఎఫ్.

శేఖర్ మేగరాజన్

మానస్ హెచ్. ఎమ్.

జో కె. కిజాకుడన్

గీతా శశికుమార్ పి.



**ICAR – కేంద్ర సముద్ర మత్స్య పరిశోధన సంస్థ**

విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం,

విశాఖపట్నం




**సముద్ర పంజర, నాచు మరియు చిప్పల సమైక్య పెంపకం పై శిక్షణా పుస్తకం**

**CMFRI శిక్షణా పుస్తకం సంఖ్య. 57/2025**

**ప్రచురించినవారు:**

**నిర్దేశకులు**

ICAR – కేంద్ర సముద్ర మత్స్య పరిశోధన సంస్థ (ICAR-CMFRI)

పోస్ట్ బాక్స్ నెం. 1603, ఎర్నాకుళం నార్త్ P.O., కొచ్చి – 682 018, కేరళ, భారతదేశం.

www.cmfri.org.in; ఈమెయిల్ : director.cmfri@icar.org.in

ఫోన్: +91 484 2394867 /12, ఫ్యాక్స్ : +91 484 212

**తెలుగు అనువాదం** : **రవి కుమార్ అవధానుల**

**డిజైన్ మరియు లేఔట్** : మానస్ హెచ్. ఎమ్., ఇందిరా దివిపాల, జాస్మిన్ ఎఫ్.

**చిత్రాలు** : జో కె. కిజాకూడన్, విద్య ఆర్., జాస్మిన్ ఎఫ్., శేఖర్ మేగరాజన్, ఇందిర దివిపాల, జాస్మిన్ ఎఫ్.

**పబ్లికేషన్** : ICAR – కేంద్ర సముద్ర మత్స్య పరిశోధన సంస్థ (ICAR-CMFRI)

**కోఆర్డినేషన్** : శేఖర్ మేగరాజన్, ఇందిర దివిపాల మరియు జాస్మిన్ ఎఫ్.

**ప్రింటెడ్ అండ్ ఫండెడ్** : లయ రిసోర్స్ సెంటర్, డి–నెం: 5–175/1, ప్లాట్ నెం 110, బే క్రౌన్ అపార్ట్‌మెంట్ వెనుక, ఎండాడ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ 530045.

© 2025 ICAR – సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి. ప్రచురణ కర్త అనుమతి లేకుండా ఈ ప్రచురణలో ఉన్న మెటీరియల్ ఏ రూపంలోనూ పునరుత్పత్తి చేయబడదు.

సూచించబడిన అనులేఖనం – Citation:

Indira Divipala., Jasmin F., Sekar Megarajan., Manas H. M., Kizhakudan Joe K., and Geetha Sasikumar (Eds.) 2025. Course Manual on Integrating Mussel Farming with Sea Cage and Seaweed Farming. CMFRI Training Manual Series No.57/2025, ICAR-Central Marine Fisheries Research Institute, Kochi, 100 p

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1 | ఆయిస్టర్ (గుల్లల) పెంపకం | 1 |
| 2 | గ్రీన్ మస్సెల్ (ఆకుపచ్చ చిప్పల) పెంపకం | 17 |
| 3 | చెన్నై మరియు పుదుచ్చేరిలో బైవాల్వ్ వంటకాలు అందించే హొటళ్ల సర్వే | 39 |
| 4 | ఆంధ్రప్రదేశ్‌లో గ్రీన్ మస్సెల్ (ఆకుపచ్చ చిప్పల) సాగుకు అనుకూలమైన అంశాలు | 47 |
| 5 | ఏకీకృత పోషక జీవనాధార సముద్ర ఉత్పత్తి విధానాలు (ఇంటిగ్రేటెడ్ మల్టీ-ట్రోఫిక్ ఆక్వాకల్చర్ సిస్టమ్స్) | 53 |
| 6 | విశాఖపట్నం, భీమిలిలో క్లామ్ ఫిషరీ: జీవనోపాధి మరియు స్థిరత్వానికి సంబంధించిన ఒక అధ్యయనం | 63 |
| 7 | Edible Oyster Farming in Andhra Pradesh | 69 |
| 8 | Green Mussel Farming in Andhra Pradesh | 73 |
| 9 | Integrated Multi-Trophic Aquaculture (IMTA) Technology for Augmenting Production | 81 |
| 10 | Clam Fishery at Visakhapatnam, Bheemili : A Case of Livelihood and Sustainability | 91 |
| 11 | Address of Fabricator for Mariculture and Bivalve Traders | 95 |
| 12 | Suggested Readings | 97 |

# ముందుమాట

ఆంధ్రప్రదేశ్ తీర జలాలు సముద్రకర్షకానికి (Mariculture) ముఖ్యంగా సముద్ర పంజరాలు (Sea cages), సముద్ర శైవలాలు (Seaweed), మరియు ద్విపటలాలు (Bivalves) కలిపిన సమగ్ర సాగులో విశేషమైన అవకాశాలను కలిగి ఉన్నాయి,. 1970లలో ద్విపటల సముద్రకర్షకాన్ని పరిచయం చేసి, 1990లలో కేరళలో విస్తరించిన ఐసిఏఆర్-సిఎంఎఫ్ఆర్ఐ (ICAR-CMFRI) యొక్క ప్రథమ ప్రయత్నాలు ఈ పద్ధతుల సాధ్యతను, సామాజిక-ఆర్థిక విలువను స్పష్టంగా చూపించాయి. ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతంలో నిర్వహించిన ప్రోత్సాహకరమైన పరిశీలనలతో ఇప్పుడు కొత్త అవకాశాలు లభ్యమై, స్థిరమైన జీవనోపాధి అవకాశాలు మరియు పర్యావరణ పునరుద్ధరణకు మార్గం ఏర్పడింది.

సహజ శుద్ధి చేసే ఫిల్టర్ ఫీడర్లుగా ఉన్న ద్విపటలాలు, నీటి నాణ్యతను మెరుగుపరచడం ద్వారా పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణకు తోడ్పడతాయిబీ అలాగే సాగులో ఖర్చులను తగ్గించడంతో, అవి పర్యావరణానుకూల జలకర్షక విధానంగా నిలుస్తాయి. వీటిని సముద్రశైవల సాగు, సముద్ర పంజరాల్లో చేపల సాగుతో కలిపినప్పుడు, సమగ్ర నమూనాలు వనరుల వినియోగాన్ని సమర్థవంతం చేయడంతో పాటు, ఉత్పత్తి కేంద్రాలలో (Hatcheries) ఆడచేపల పోషక అవసరాలను తీర్చడం, లార్వా చక్రాలను బలపరచడం మరియు నిల్వలను పునరుద్ధరించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ విధానం ఇంటిగ్రేటెడ్ మల్టీ-ట్రోఫిక్ ఆక్వాకల్చర్ (IMTA) సూత్రాలను ప్రతిబింబిస్తుంది. ఇది సహపెంపకం చేసే జీవుల ట్రోఫిక్ స్థాయిలను అనుసంధానించి, పోషక పదార్థాల వినియోగాన్ని మెరుగుపరచడం ద్వారా వనరుల వినియోగ సామర్థ్యాన్ని పెంచి, ఉత్పత్తి మరియు ఆదాయాన్ని గుణాత్మకంగా పెంచడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. అదేవిధంగా, ఇది పర్యావరణ దుష్ప్రభావాలను తగ్గించి, నియంత్రణ సంస్థలు, వినియోగదారులు మరియు సాధారణ ప్రజలకు మరింత ఆమోదయోగ్యంగా చేస్తుంది. ఇలాంటి సమన్వయ పద్ధతులు, పర్యావరణపరమైన మరియు ఆర్థికపరమైన విస్తృత ప్రయోజనాలతో మరింత స్థిరమైన, ప్రతిఘటన కలిగిన మత్స్య రంగ అభివృద్ధికి దోహదం చేస్తాయి.

ఈ సమగ్ర విధానం, ముఖ్యంగా చిన్న స్థాయి జలకర్షక రైతులు మరియు మహిళా మత్స్యకారిణుల శ్రేయస్సు కోసం విశేష ప్రాధాన్యతను కలిగి ఉంది. కేరళలో మసెల్ సాగులో విజయం సాధించిన మహిళా స్వయం సహాయక సంఘాలు, ఇలాంటి నమూనాలను ఆంధ్రప్రదేశ్‌లో కూడా అనుసరించవచ్చు. తక్కువ మూలధన అవసరం, స్థిరమైన మార్కెట్ డిమాండ్, మహిళలు మరియు చిన్న మత్స్యకారులు విలువ ఆధారిత పనిలో భాగస్వామ్యం అవ్వగలగడం ఈ విధానాన్ని జీవనోపాధి కొరకై స్నేహపూర్వకంగా మరియు ఆశాజనకంగా మారుస్తుంది.

ఇటీవలి కాలంలో ఐసిఏఆర్-సిఎంఎఫ్ఆర్ఐ చేపట్టిన సముద్రశైవల తాడు-రాఫ్ట్ సాగు, దాన్ని సముద్ర పంజరాల సాగు మరియు ద్విపటల సాగుతో సమన్వయం చేయడం, ఆంధ్రప్రదేశ్‌లో సముద్రకర్షక పద్ధతుల వైవిధ్యీకరణలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. కనుక ఈ శిక్షణా పాఠ్యము, జీవన భద్రత, పర్యావరణ ఆరోగ్యం, మరియు ఆర్థిక వృద్ధిని సమతుల్యం చేసే స్థిరమైన పద్ధతులను ప్రోత్సహించడానికి అత్యంత అనుకూల సమయంలో అందించబడుతోంది.

విశాఖపట్నం

సెప్టెంబర్ 2025

**డా. జో కే. కిజాకుడన్**

విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం అధిపతి

ICAR-CMFRI

# Foreword

The coastal waters of Andhra Pradesh hold immense potential for mariculture, particularly in the integrated farming of sea cages, seaweed, and bivalves. The pioneering efforts of ICAR-CMFRI, which introduced bivalve mariculture in the 1970s and scaled it during the 1990s in Kerala, have demonstrated the feasibility and socio-economic value of these practices. Encouraging trials along the Andhra Pradesh coast have now opened new avenues for adoption, creating opportunities for sustainable livelihoods and ecological recovery.

Bivalves, being natural filter feeders, contribute to ecosystem restoration by enhancing water quality while reducing culture inputs, making them an eco-friendly aquaculture option. When combined with seaweed culture and cage farming of finfish, integrated models not only improve resource efficiency but also support the hatchery operations in terms of catering to the nutritional requirements of the broodstock, strengthen larval cycles in hatcheries, and aid in the replenishment of wild stocks. This approach exemplifies the principles of Integrated Multi-Trophic Aquaculture (IMTA), which aims to multiply production and income through increased resource use efficiency by linking trophic levels of co-cultured species to improve nutrient usage and environmental mitigation. The IMTA system reduces ecological impacts near aquaculture operations while providing additional useful products, making it more acceptable to regulators, consumers, and the general public. Such synergies contribute to a more resilient fishery sector with far-reaching ecological and economic benefits.

Of particular significance is the role of this integrated approach in uplifting marginal aqua farmers and fisherwomen. Women's Self-Help Groups, which have already proven successful in mussel farming in Kerala, can replicate similar models in Andhra Pradesh. The low capital requirement, assured market demand, and ability to engage women and small-scale fishers in value addition make this a livelihood-friendly intervention with considerable promise.

The recent thrust of ICAR-CMFRI on seaweed raft culture and its integration with marine cage farming and bivalve culture marks a milestone in diversifying mariculture practices in Andhra Pradesh. This training material, therefore, comes at an opportune time to promote sustainable practices that balance livelihood security, ecological health, and economic growth in the state's coastal regions.

Visakhapatnam

September 2025

**Dr. Joe K. Kizhakudan**
Head of Visakhapatnam Regional Centre
ICAR-CMFRI

# ఆయిస్టర్ (గుల్లల) పెంపకం

జాస్మిన్ ఎఫ్., ఇందిర దివిపాల, రవి కె. అవధానుల, విద్య ఆర్., ఫల్గుణి పట్నాయక్, గౌరీ శంకర్ రావు కె., వెంకటేశ్వరులు వి.

అమెరికా, యూరప్, జపాన్ మొదలైన దేశాలలో గుల్లలని రుచికరమైన ఒక సముద్ర ఆహారంగా ఎంతో ఇష్టపడతారు. భారతదేశంలో కొన్ని ప్రాంతాలలో ఈ గుల్లల మాంసానికి గిరాకీ ఎక్కువగా ఉంటుంది. ఇది విస్తృతంగా సాగు చేయబడే జాతులలో ఒకటి. క్రీస్తుపూర్వం మొదటి శతాబ్దంలోనే రోమన్లు గుల్లల విత్తనాలను సేకరించి ఆహారంగా వీటిని పండించడం కోసం సులువైన పద్ధతులను అభివృద్ధి చేశారు. పదిహేడవ శతాబ్దంలో జపనీయుల ద్వారా అభివృద్ధి చేయబడిన 'హాబిటాట్ కల్చర్ టెక్నిక్' లో వెదురు స్తంభాలకు అమర్చిన వలలలో వీటిని పెంచేవారు. 20 వ శతాబ్దం ప్రారంభంలో ఒక తాడు లాంటి ఆధారానికి వీటి అంకురాలని కట్టి, వాటిని వేలాడదీసే విధంగా పద్ధతులను అభివృద్ధి చేశారు. ఉష్ణమండలంలో గుల్లల పెంపకం మరియు వాటి అవకాశాల యొక్క అవగాహన ఇటీవలి కాలంలో పెరుగుతోంది. ఈ దిశగా ఈ ప్రాంతాలలో ఎన్నో ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి.

## భారతదేశంలో గుల్లల పెంపకం యొక్క పరిధి

భారతదేశంలో, పూర్వపు మద్రాస్ రాష్ట్రంలో 1910లో జేమ్స్ హార్నెల్ గుల్లల సాగుని అభివృద్ధి చేయడంలో ముందంజ వేసి మార్గదర్శకంగా నిలిచారు. కేంద్ర సముద్ర మత్స్య పరిశోధన సంస్థ (CMFRI) 1970వ సంవత్సరం ప్రారంభం నుండి



గుల్లల సేకరణ

టుటికోరిన్‌లో వీటిపై శాస్త్రీయ పరిశోధనలు చేపట్టింది మరియు వాటి ఫలితంగా, ఈ సాంకేతికత యొక్క పూర్తి వివరాలు ఇప్పుడు దేశంలో అందుబాటులో ఉన్నాయి. భారత తీరప్రాంతంలో లక్షల హెక్టార్లలో విస్తరించి ఉన్న విస్తారమైన ఉప్పుటేరులు, నదీముఖద్వారాలు మరియు ఇతర తీరప్రాంత స్థలాలలో ఈ గుల్లల సహజ జనాభాను కలిగి ఉండి వీటి పెంపకానికి అనుకూలతను సూచిస్తున్నాయి. ఫిల్టర్ ఫీడర్లుగా, గుల్లలు నీటిలోని ప్రాథమిక ఉత్పాదకతకు కారణమైన జీవులని ఉపయోగించుకుంటూ పోషకాలతో పుష్కలంగా ఉండే జీవులుగా మార్పు చెందుతాయి.

| జాతి పేరు | ఆకారం | కవాటం | ఎడక్టర్ కండరం గుర్తు | జాయింట్ |
|---|---|---|---|---|
| *క్రాసోస్ట్రియా మేడ్రసెన్సిస్* | సరైన ఆకారం లేకుండా సాగినట్లు ఉంటుంది | ఎడమ కవాటం లోతుగా మరియు కుడివైపు కొద్దిగా పుటాకారంగా ఉంటుంది | మూత్రపిండాల ఆకారంలో ఊదా రంగులో ఉంటుంది | ఇరుకుగా సాగినట్లు ఉంటుంది |
| *క్రాసోస్ట్రియా గ్రైఫాయిడీస్* | పొడుగ్గా మందంగా | ఎడమ కవాటం కప్పు ఆకృతిలో ఉంటుంది | విశాలంగా, దాదాపు దీర్ఘచతురస్రాకారంలో ఉంటూ మచ్చపై గీతలు అస్పష్టంగా ఉంటాయి | బాగా అభివృద్ధి చెంది ప్రక్క ప్రాంతాలు ఎత్తుగా ఉంటూ నడుమ గాడిని కలిగి ఉంటుంది. |
| *క్రాసోస్ట్రియా రివ్యూలరీస్* | పెద్దది, దాదాపు గుండ్రంగా, చదునుగా, మందంగా మరియు నిస్సారమైన పెంకు కుహరంతో | ఎడమ కవాటం మందంగా పుటాకారంగా ఉంటుంది. కుడి | దీర్ఘచతురస్రాకారంగా, తెలుపు లేదా పొగ తెలుపు రంగులో ఉంటుంది | |
| | | కవాటం దాదాపు ఒకే పరిమాణంలో లేదా కొంచెం పెద్దదిగా ఉంటుంది. | | |
| *సాకోస్ట్రియా క్యూకుల్లేటా* | గట్టిగా, బలంగా, త్రిభుజాకారమైనది మరియు బేరీపండు ఆకారంలో ఉంటుంది | రెండు కవాటాల అంచులు బాగా అభివృద్ధి చెందిన దంతాలను కలిగి ఉంటాయి. | లేత సంపెంగ పూవు రంగులో ఉంటుంది | కీలు నిటారుగా, ముల్లులాంటి ఆకారాలు లేకుండా నడిమి కుహరం బాగా అభివృద్ధి చెంది ఉంటుంది |

## భారతదేశంలోని గుల్లల వనరులు

ఆకారం, పరిమాణం, రంగు మరియు పెంకు భాగం, శరీర నిర్మాణ లక్షణాలు మరియు సంతానోత్పత్తి అలవాట్ల ఆధారంగా వివిధ జాతుల గుల్లలు గుర్తించబడతాయి. జాతుల స్థాయిలో వీటిని గుర్తించడంలో ఇప్పటికీ గందరగోళం ఉంది. భారతదేశంలో సి. మద్రాసెన్సిస్ ఒక ప్రధాన గుల్ల జాతి. ఇది లవణీయతలో విస్తృత వైవిధ్యాలను తట్టుకుంటుంది మరియు ఉప్పుటేరులు, నదీముఖ ప్రాంతాలు, ఆటు పోట్లు తగిలే ప్రాంతాల్లో 17 మీటర్ల లోతు దాకా విస్తరించి జీవిస్తుంది.



**తెరచబడిన ఉప్పుటేరు గుల్ల**

## క్రాసోస్ట్రియా ఆయిస్టర్స్ (గుల్లలు), వాటి జీవశాస్త్రం

గుల్లలు పెరిగే వాతావరణాన్ని బట్టి వాటి ఆకారం మారుతూ ఉంటుంది. ఉపరితల ఆధారం యొక్క రూపురేఖలను బట్టి గుల్లయొక్క ఆకృతి మారే అంశాన్ని జినోమార్ఫిజం అంటారు. గుల్లలు ఈ క్రింది ఆకృతులను తీసుకుంటాయని గమనించబడింది.

- మృదువైన ఉపరితలం మీద ఒంటరిగా పెంచినప్పుడు నునుపుగా పొడుగుగా పెరుగుతాయి
- కఠినమైన ఉపరితలంపై ఒంటరిగా పెరిగినప్పుడు దిగువ కవాటం లోతుగా ఉండి ముడతలుగల వృత్తాకార పెంకును కలిగి ఉంటాయి.
- ఇతర గుల్లలతో కలిపి పెంచినప్పుడు సరైన ఆకారం లేకుండా పెరుగుతాయి.

- దట్టంగా ఉండే దృఢమైన స్థిరమైన ఉపరితలం మీద వృత్తాకార / పొడుగుగా ఉండి లోతులేకుండా ఏటవాలుగా పెరుగుతాయి

### ఆహారం – ఆహారం తినే ప్రవర్తనలు

ఆహారంలో సేంద్రీయ పదార్థాలు, డయాటమ్‌లు మరియు నానోప్లాంక్టర్‌లు ఉంటాయి. ఆహార కణాలు మొప్పల శ్లేష్మంలో చిక్కుకుని నీటి అలజడికి వేగంగా కొట్టుకునే గిల్ సిలియా (సన్నటి వెంట్రుకలు) ద్వారా నీటి ప్రవాహాలలో నోటి వైపుకు పంపబడతాయి. నాలుగు లేబియల్ పాల్ప్‌లు, ఆహారాన్ని నోటిలోకి ప్రవేశించే ముందు క్రమబద్ధీకరిస్తాయి. అవాంఛిత ఆహార కణాలు వదిలిపెట్టబడతాయి (సుడోఫీసిస్). పేగు ప్రవేశ ద్వారం దగ్గర మ్యూకోప్రొటీన్‌తో చేయబడిన 2–3 సెం.మీ. పొడవు గల స్ఫటికాకార ఆకారం ఒక శైలి రూపంలో ఉంటుంది. ఇందులో స్టార్చ్‌ను (పిండిపదార్థాలను) జీర్ణం చేసే ఎంజైమ్‌లు ఉంటాయి. స్ఫటికాకార శైలిని కొన్ని సార్లు ఏదో పురుగుగా తప్పుపట్టటం గమనార్హం !

### పునరుత్పత్తి

క్రాసోస్ట్రియా జాతిలో లింగ భేదం ఉంటుంది కానీ అప్పుడప్పుడు హెర్మాఫ్రొడైట్‌లు కూడా ఉంటాయి. గుడ్లు పెట్టే సమయంలో, గుడ్లు మరియు శుక్రకణాలు బయటకి విడుదల చేయబడి ఫలదీకరణం చెందుతాయి. ఉష్ణోగ్రత, ఆహార లభ్యత మరియు లవణీయతలాంటి అంశాలు ప్రత్యుత్పత్తి వ్యవస్థయొక్క పరిపక్వతను ప్రభావితం చేసే ముఖ్యమైన బాహ్య కారకాలుగా పరిగణించబడతాయి. 80–90 మి.మీ. పరిమాణంలో ఉన్న ఒక ఆడజీవి ఒకేసారి 10 నుండి 15 మిలియన్ గుడ్లను ఉత్పత్తి చేయగలదు.

#### అండోత్పత్తి కాలం (విత్తనాల సేకరణకు ఈ సమాచారం ఎంతో అవసరం)

| | |
|---|---|
| క్రాసోస్ట్రియా మేద్రసెన్సిస్ | |
| కాకినాడ తీర ప్రాంతం | జనవరి – జూన్ |
| మద్రాస్ హర్బర్ | సంవత్సరం పొడుగునా అండోత్పత్తి |
| అడయార్ నదీముఖ ప్రాంతం | అక్టోబర్–డిసెంబర్ మరియు మార్చ్–ఏప్రిల్ |
| టుటికోరిన్ | జులై–సెప్టెంబర్ మరియు ఫిబ్రవరి–ఏప్రిల్ |
| ముల్కి నదీముఖ ప్రాంతం | ఏప్రిల్–జూన్ (ఎక్కువగా), నవంబర్ (తక్కువగా). |
| అష్టముడి | నవంబర్ నుండి డిసెంబర్ |
| క్రాసోస్ట్రియా గ్రిఫాయిడీస్ | |
| కెల్వా ఉప్పుటేరులు (బొంబాయి) | జులై మరియు సెప్టెంబర్ |
| భాటియా వాగు (రత్నగిరి) | సెప్టెంబర్ మరియు నవంబర్ |

| సాకోస్ట్రియా క్యూకుల్లేట | |
|---|---|
| రత్నగిరి | అక్టోబర్–జనవరి |
| **అభివృద్ధి** | |
| క్రాసోస్ట్రియా మద్రాసేన్సిస్ | |
| భీమునిపట్నం ఉప్పుటేరులు | ఒక సంవత్సరంలో 12 మి.మీ. నుండి 77- 81.8 మి.మీ. పొడవు |
| కాకినాడ తీరం | 8–12 నెలల వ్యవధిలో 27 మి.మీ. నుండి 72 మి.మీ. |
| అడయార్ నదీముఖం | 13 నెలల కాలంలో 50.6 మి.మీ. పొడవు |
| వెల్లర్ నదీముఖం | మొదటి సంవత్సరంలో 85 మి.మీ. మరియు 3 వ ఏడాదిలో 111.7 మి.మీ. |
| అతకరై | 7 నెలలలో 72 మి.మీ. |
| అష్టముడి సరస్సు | 7 నెలలలో 70 మి.మీ. |
| క్రాసోస్ట్రియా గ్రైఫాయిడీస్ | |
| కెల్వా ఉప్పుటేరులు | 6 నెలల వ్యవధిలో 7.2 మి.మీ. మరియు సంవత్సరం తరువాత 47.9 మి.మీ. |

## కండిషన్ ఇండెక్స్

కండిషన్ ఇండెక్స్ అనే సూచిక గుల్లల మాంసం యొక్క నాణ్యతను సూచిస్తుంది. పంట కోతకు ఉత్తమ కాలాన్ని నిర్ణయించడానికి ఇది ఉపయోగపడుతుంది. సాగుకి ఏ ప్రాంతంలో అనుకూలత ఉన్నదో అంచనా వేయడానికి కూడా ఇది సహాయపడుతుంది. అధిక కండిషన్ ఇండెక్స్ ఉన్న గుల్లల మొత్తం బరువులో మాంసం యొక్క భాగం ఎక్కువగా ఉంటుంది. మంచి ఆరోగ్య స్థితిలో ఉన్న గుల్లలమాంసం రుచికరంగా ఉంటూ, పేలవమైన స్థితిలో ఉన్న మాంసం మెత్తగా నీరుగారినట్లు ఉంటుంది. గుల్ల యొక్క మృదువైన శరీరం సాధారణంగా పునరుత్పత్తి చక్రానికి సంబంధించిన మార్పులకు లోనవుతుంది. పరిపక్వత చెందుతూన్న ప్రక్రియలో బీజకోశాలు బరువు పెరిగి ఫలితంగా మృదువైన శరీరం యొక్క బరువు కూడా పెరుగుతుంది. గుడ్లు పెట్టడం ప్రారంభించే ముందు కండిషన్ ఇండెక్స్ అధిక విలువకు చేరుకుని, బీజాల (అండాలు లేదా శుక్రకణాలు) విడుదలతో తగ్గుతుంది. పిదప గుల్ల యొక్క మృదువైన శరీరం బరువును కోల్పోతుంది. రెండింటి బరువు, పరిమాణం ఆధారంగా స్థితి సూచికను (కండిషన్ ఫాక్టర్) అధ్యయనం చేస్తారు.

క్రాసోస్ట్రియా మద్రాసెన్సిస్‌లో కండిషన్ ఇండెక్స్ 140 కంటే ఎక్కువ ఉంటే మంచి స్థితిలో ఉన్నట్లు మరియు 70 కంటే తక్కువ ఉంటే పేలవంగా ఉన్నట్లు పరిగణిస్తారు.

**స్థితి సూచిక = పొడి మాంసం బరువు X 1000/పెంకు యొక్క లోపలి పరిమాణం**

## భారతదేశంలో తినదగిన గుల్లల పెంపకం

కేంద్ర సముద్ర మత్స్య పరిశోధన సంస్థ అభివృద్ధి చేసిన గుల్లల పెంపకం యొక్క సాంకేతికత సరళమైనది, సులభంగా అనుసరించదగినది. 1993 నుండి ఈ సాంకేతికతను ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి CMFRI సమిష్టి కృషి చేస్తోంది. ఈ సాంకేతికతను వాణిజ్యీకరించిన మొదటి రాష్ట్రం కేరళ. అనేక తీరప్రాంత గ్రామస్తులు దీని నుండి ప్రయోజనం పొందారు. ఈ సాగు యొక్క కార్యకలాపాలు 2000 సంవత్సరంలో జాతీయ స్థాయిలో సున్నా నుండి 140 టన్నుల ఉత్పత్తికి దారితీసాయి అనడంలో అతిశయోక్తి లేదు. ముఖ్యమైన అంశం ఏమిటంటే, కేరళలోని గుల్లలు సాగు చేసే రైతులలో 80% కంటే ఎక్కువ మంది మహిళలు ఉండడం. వారు తమ తమ కుటుంబాల పోషక మరియు జీవన ప్రమాణాలను మెరుగు పరిచే క్రమంలో ఒక ఉత్పాదకమైన, స్వావలంబన కలిగిన భాగస్వాములుగా ఎదిగారు.



క్రాసోస్ట్రియా ఆయిస్టర్స్ (గుల్లల) సాగు

## క్రాసోస్ట్రియా ఆయిస్టర్స్ (గుల్లల) సాగు యొక్క సాంకేతికత

తినదగిన గుల్లల పెంపకం అనేది చాలా సులభంగా ఆచరించదగ్గ టెక్నాలజీ. విత్తన సేకరణ, పంటకోత లాంటి అంశాలు వీటిని సాగు చేసే క్రమంలో వచ్చే లాభాలను నిర్దేశిస్తాయి. ఈ అంశాలు ఈ గుల్లల జీవశాస్త్రం అధ్యయనాల ద్వారా తెలుసుకున్నవి. రైతులు పరిశీలన మరియు అభ్యాసం ద్వారా ఈ అంశాలను సులభంగా అర్థం చేసుకోగలరు. భారతదేశంలో ఆచరించే ఈ గుల్లల పెంపకపు పద్ధతులు ఇక్కడ ఇవ్వబడ్డాయి.

## విత్తన సేకరణ

నదీముఖద్వార ప్రదేశాలలో మొలకెత్తే ఋతువులో తగిన సమయంలో నీటిలో 'కల్చ్' అని పిలువబడే సేకరణా ఉపకరణాలను (స్పాట్ కలెక్టర్లు) ఉంచడం ద్వారా గుల్లల విత్తనాలను సేకరిస్తారు.

## కల్చ్‌ను ఎలా తయారు చేయాలి?

కల్చ్ అనేది స్పాట్ / విత్తనాలను సేకరించే పరికరం యొక్క పేరు. వేలాడదీసి చేసే సాగు పద్ధతిలో గుల్ల యొక్క పెంకులు ఉపయోగపడతాయి. ఖాళీ గుల్లల పెంకులను మలినాలు లేకుండా చేతితో శుభ్రం చేస్తారు. పెంకు పై భాగాన ఒక చిన్న రంధ్రం చేసి, వీటిని 3 మి.మీ. వ్యాసం కలిగిన నైలాన్ తాడుపై 15 నుండి 20 సెం.మీ. వ్యవధితో ఈ పెంకులను (ఒక మీటరు తాడుకు 5 పెంకులు) కడతారు. ఇటువంటి తీగలను 'రెన్' అంటారు. గ్రో అవుట్ పద్ధతి కోసం ఖాళీగా ఉన్న రెన్ తాళ్లను ఉపయోగించవచ్చు. విత్తన సేకరణ ప్రయోజనాల కోసం పెంకులను స్పేసర్లు లేకుండా వరుసగా కడతారు (మీటరుకు 10 నుండి 15 గుల్లలు). విత్తనాన్ని అమర్చిన తర్వాత పెంకులను బయటికి తీసివేసి తిరిగి మీటరుకు 5 పెంకులు చొప్పున అమరుస్తారు. గుల్లలు పెరగడానికి ఇది అనువైన సాంద్రత. ట్రే పద్ధతి ద్వారా గుల్లలను పెంచాలనుకుంటే, ఖాళీ పెంకులు లేదా సున్నం పూసిన పలకలను విత్తన సేకరణ కోసం ట్రేలలో ఉంచవచ్చు. ఒకే పలకపై 120 లార్వాలు స్థిరపడుతూ సున్నం పూత పలకలు ప్రోత్సాహకరమైన ఫలితాలను ఇచ్చాయి.



**రెన్ తయారీ**

## విత్తన సేకరణ కోసం కల్చ్‌ను ఎప్పుడు పెట్టాలి ?

గుల్లలు సాగు యొక్క విత్తన సేకరణ చేసే క్రమంలో ఏ సమయంలో కల్చ్ పెడుతున్నాం అనేది ఈ పెంపకంలో విజయం సాధించిపెట్టే అంశాల్లో ముఖ్యమైనదిగా చెప్పవచ్చు. కల్చ్‌ను అండోత్పత్తికి ముందే వేస్తే, వాటిపై ఇసుక రేణువులు, వ్యర్థ పదార్థాలు లాంటివి గుమిగూడి పేరుకుపోతాయి. తద్వారా అవి లార్వా స్థిరపడటానికి అనువుగా ఉండవు. సి. మద్రాసెన్సిస్‌లో లార్వా కాలం 15–20 రోజులు. నీటిలో విసర్జన కలెక్టర్లను వేయడానికి అనువైన సమయం బీజోత్పత్తి జరిపిన 7–10 రోజుల అత్యుత్తమ కాలం (బీజాశయాలను పరీక్షించి లేదా, నీటిలో ప్లవకాల మధ్య ప్రారంభ లార్వా దశలను సమృద్ధిగా గుర్తించి తెలుసుకోవచ్చు). బలమైన నీటి కెరటాల ఎద్దడి లార్వా స్థిరపడటానికి ఆటంకం కలిగించి విసర్జన సేకరణ సరిగా జరగకుండా ఇబ్బంది పెడుతుంది.

## సాగు స్థలం యొక్క ఎంపిక

**స్థలం ఎంపిక కోసం అనేక అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి**

| క్ర.సం. | పారామితి | పరిధులు | పారామితి కనుగొనే పద్ధతి |
|---|---|---|---|
| 1 | లవణీయత (ppt) | 10 - 38 | టైట్రేషన్ లేదా రిఫ్రాక్టోమీటర్ ద్వారా |
| 2 | లోతు (m) | 1.5-4 | సౌండింగ్ లేదా సాధారణంగా తాడుతోను |
| 3 | ఉష్ణోగ్రత | 23- 34 | థర్మామీటర్ ఉపయోగించడం |
| 4 | ఆక్సిజన్ mg/l | 3-5 | వింక్లర్ పద్ధతి లేదా ప్రోబ్ ఉపయోగించడం ద్వారా |
| 5 | pH | 6.5-8.5 | pH మీటర్ లేదా pH కాగితం |
| 6 | అలల ఉధృతి (m) | <0.5 to 1 | పరిశీలన మరియు స్థానిక విచారణ ద్వారా |
| 7 | నీటి ప్రవాహం సెకనుకు ఎన్ని మీటర్లు | 1-5 | ప్రవాహం కొలిచే మీటర్ లేదా సాంకేతిక వివరాల ద్వారా |
| 8 | స్పష్టత (m) | 0.5-1.5 | సెచి డిస్క్ ద్వారా |
| 9 | విత్తన లభ్యత | 100 మీటర్ల లోపు | విచారణ / పరిశీలన ద్వారా |
| 10 | స్థానిక మార్కెట్ గిరాకీ | సరాసరిగా బాగుంది | విచారణ / పరిశీలన ద్వారా |
| 11 | వివిధ కాలుష్య కారకాలతో కలుషితం అవ్వడం | మల విసర్జక, పారిశ్రామిక, వ్యవసాయం, మురుగు నీరు, రిట్టింగ్, నూనె | విచారణ / పరిశీలన ద్వారా |

బలమైన తరంగాల ఉధృతి లేకుండా రక్షణ కల్పించే ఆశ్రయ ప్రాంతాలను ఈ గుల్లల పెంపకానికి ఎంచుకోవాలి. ఇంటర్-టైడల్ ప్రదేశం నుండి 5 మీటర్ల లోతు వరకు విస్తరించి ఉన్న ప్రాంతాలను పరిగణించవచ్చు. అదేవిధంగా ఉపరితలం యొక్క గుణాన్ని బట్టి కూడా సాగు పద్ధతిని నిర్ణయిస్తారు. ఆన్-బాటమ్ కల్చర్ పద్ధతి ఉపరితలంతో సంబంధం కలిగి ఉంటుంది కానీ ఆఫ్-బాటమ్ పద్ధతికి ఇది వర్తించదు. C. మద్రాస్సెన్సిస్ యొక్క గుల్లల సహజ జనాభా ఎక్కువ కాలం పాటూ 10 ppt కంటే తక్కువ మరియు 40 ppt కంటే ఎక్కువ లవణీయతలలో ఉన్నప్పుడు పెద్ద ఎత్తున అవి మృత్యువాత పడడం గమనించారు. వీటి సహజమైన వృద్ధి రేటు 21 నుండి 31°C ఉష్ణోగ్రత పరిధిలో చక్కగా ఉంటుంది.



క్రాసోస్ట్రియా ఆయిస్టర్స్ (గుల్లల) విత్తన సేకరణ కొరకు తయారుచేయబడ్డ రెన్ లను తెప్పలపై పెడుతున్న మత్స్యకార మహిళలు



క్రాసోస్ట్రియా ఆయిస్టర్స్ (గుల్లల) విత్తనాల సేకరణ మరియు సాగు కొరకై అమర్చబడిన చెక్క స్తంభాలు

## సాగు పద్ధతులు

గుల్లలని ముఖ్యంగా ఆన్-బాటమ్ (On-bottom) మరియు ఆఫ్-బాటమ్ (Off-bottom) అని రెండు సాగు పద్ధతులుగా వర్గీకరించవచ్చు. వివిధ ఆఫ్-బాటమ్ కల్చర్ పద్ధతుల్లో రాఫ్ట్, రాక్, లాంగ్-లైన్ మరియు స్టేక్ అనబడే పరికరాలను ఉపయోగిస్తారు.

ఆఫ్ బాటమ్ పద్ధతులు ఈ క్రింది అంశాలలో ఆన్-బాటమ్ సాగు కంటే ప్రయోజనకరంగా ఉంటాయి.

1. వేగవంతమైన పెరుగుదల మరియు మంచి మాంసం దిగుబడి

2. సాగు ప్రాంతం యొక్క పూర్తి వినియోగం

3. వడపోత ద్వారా ఆహార సేకరణ లాంటి గుల్లలయొక్క జీవసంబంధమైన ప్రక్రియలు అలల అలజడితో సంబంధం లేకుండా నిర్వహించబడడం

4. ఇసుకలాంటి రేణువులు మరియు హానికి గురి కాబడే సమస్యలు చాలా తక్కువగా ఉండడం

### ఆన్-బాటమ్ పెంపకం పద్ధతి

గుల్లలను తీరం ముందరి ప్రాంతంలో (ఇంటర్ టైడల్ లేదా సబ్‌టైడల్) నేరుగా దృఢమైన ఉపరితలంపై పెంచుతారు. వీటికి తగినంత ఆహార సరఫరా ఉండేలా కనీసం 16 గంటలు నీటిలో మునిగి ఉండాలని సూచించబడింది. కలెక్టర్లకు అతికించబడిన గుల్లల విత్తనాలను అడుగు భాగాన నాటిన తరువాత మార్కెట్ పరిమాణం దాక పెరగనిస్తారు. నేలను అనుకుని తిరిగే జీవజాతులు, ఇసక లాంటి రేణువులు పేరుకుపోవడం, తక్కువగా ఉత్పత్తి రావడం లాంటివి ఈ పద్ధతిలో ఉండే ఇబ్బందులు.

### ర్యాక్ మరియు రెన్ పెంపకం పద్ధతి

దీనిని రెన్ పద్ధతి అని కూడా పిలుస్తారు. విభిన్న రకాలు కలిగిన ర్యాక్‌లు సాధారణంగా 1 నుండి 2.5 మీటర్ల లోతు దాకా నిర్మించబడతాయి. సింగిల్ బీమ్ ర్యాక్‌లో ఒక కర్రని దాని పైభాగంతో జతచెయ్యబడి అడుగుభాగాన్ని భూమిలో దింపుతారు. ఒక వరుసలో ఈ సింగిల్ బీమ్‌లను ఉంచుతారు. ఇటువంటి కర్రలపై అడ్డంగా ఒక క్రాస్ బార్‌ను ఉంచి, రెండు పొడవాటి బీమ్ లను చివరి వరకు ముడివేసి క్రాస్ బీమ్ ర్యాక్‌లను నిర్మిస్తారు



**గుల్లల సాగు ప్రదేశం**

### ర్యాక్ మరియు ట్రే పద్ధతి

నర్సరీలో పెంచబడిన 25 మి.మీ. పరిమాణంలో ఉన్న చిన్నపాటి గుల్లల (కల్చ్-లేని) అంకురాలని 40 X 40 X 10 సెం.మీ. కొలతలుగల ట్రేలకు బదిలీ చేస్తారు. సుమారు ఒక ట్రే కు 150 నుండి 200 సంఖ్యల చొప్పున వీటిని అమరుస్తారు. ట్రేని తగిన మెష్ పరిమాణం వచ్చేవరకు 2 మి.మీ. మందం కలిగిన సింథటిక్ ట్వైన్ తో అల్లి, ర్యాక్ నుండి వేలాడదీస్తారు. గుల్లలు 50 మి.మీ. పొడవుకు చేరుకున్న తర్వాత వాటిని వేరు చేసి 90 X 60 X 15 సెం.మీ. పరిమాణంలో దీర్ఘచతురస్రాకార ట్రేకి బదిలీ చేస్తారు. ఈ ట్రేలను ర్యాక్ పై ఉంచుతారు. టుటికోరిన్‌లో చేయబడ్డ ఈ పద్ధతిలో ప్రతి ట్రేలో 150 నుండి 200 గుల్లలు

ఉండి, గుల్ల యొక్క సగటు వృద్ధి రేటు నెలకు 7 మి.మీ. మరియు 12 నెలల తరువాత సగటున 85 మి.మీ. పొడవును సంతరించుకున్నాయి. ఇక్కడ ఉత్పత్తి ఏడాదికి ప్రతి హెక్టారుకు 120 టన్నులుగా ఉంటుందని అంచనా. స్ట్రింగ్ పద్ధతితో పోలిస్తే, ఈ పద్ధతి మంచి ఉత్పత్తిని ఇస్తుంది కానీ ఉత్పత్తి ఖర్చు ఎక్కువగా ఉంటుంది.



**ర్యాక్‌ల యొక్క నిర్మాణం**

## స్టేక్‌లలో పెంపకం

ఒక స్టేక్‌ను (సూది మొన కలిగిన ఒక చెక్క స్థంభం) నీటి అడుగుభాగంలోకి గుచ్చిన తరువాత పైన చిట్టచివరి ప్రదేశంలో ఒక మేకు, ప్రక్కలలో రెండు మేకులు బిగించబడతాయి. విత్తనాలు జతచేయబడిన షెల్‌ను స్థానంలో ఉంచడానికి మేకు ఉపయోగపడుతుంది. ఈ స్టేకులను 60 సెం.మీ. కనీస దూరంలో ఉంచుతారు. ఈ పద్ధతిలో నర్సరీ పెంపకం కూడా అదే స్టేకుపై నిర్వహించబడుతుంది. దాదాపు రెండు నెలల పాటు చివరి భాగాన్ని వెలాన్ తెరతో కప్పి ఉంచుతారు. గుల్లలు 25-30 మి.మీ. పరిమాణానికి చేరుకున్న తర్వాత వెలాన్ తెర తొలగించబడుతుంది. మరో 10 నెలల్లో అవి అమ్మకం చేయగల పరిమాణానికి చేరుకుంటాయి. ఈ పద్ధతిలో పెరుగుదల అనేది స్ట్రింగ్ పద్ధతి ద్వారా పెంచబడిన గుల్లల వృద్ధి రేటుకు సమానంగా ఉంటుంది. ఉత్పత్తిని ఒక సంవత్సరానికి హెక్టారుకు 20 టన్నులుగా అంచనా వేశారు.

## సాగు యొక్క నిర్వహణ

సాగు ప్రదేశాలను కాలానుగుణంగా తనిఖీ చేయడం ఎంతో అవసరం. సాగు స్థలంలో ఏవైనా విరిగిన లేదా పాడయిపోయిన వస్తువుని మార్చడం మరియు నదీముఖద్వార అడుగుభాగాన్ని అంటుకుంటూ వదులుగా ఉన్న రెన్ తాళ్లను తిరిగి వేలాడదీయడం లాంటివి తనిఖీ చేయవలసిన ప్రధాన అంశాలుగా చెప్పవచ్చు. రెన్ తాళ్లు నేలను తగిలినప్పుడు గుల్లలు అధికంగా మరణిస్తున్నట్లు గమనించబడింది. ఈ సమస్యలను క్రమబద్ధంగా తనిఖీ చేయడం చాలా అవసరం. వీటిని ఆహారంగా తినేటువంటి పెద్దవైన జీవులు, వీటిని ఆనుకుని జీవించే జీవులు కూడా గుల్లల రైతులకు ముప్పు. పీతలు, చేపలు, స్టార్ ఫిష్‌లు, పాలీకీట్‌లు మరియు గ్యాస్ట్రోపాడ్ లాంటివి గుల్లలను వేటాడేవి. టుటికోరిన్‌లో స్కిల్లా సెరేటా మరియు పగురస్ జాతికి చెందిన పీతలు గుల్లలను వేటాడటం చిన్న స్థాయిలో గమనించబడింది. బార్నాకిల్స్ లాంటివి నిర్మాణాలు, ట్రేలు మరియు గుల్లలపై స్థిరపడే జీవులు. ఇది ఆహారం కోసం గుల్లలతో పోటీపడి, వాటి బరువును పెంచడమే కాకుండా సాగు వ్యవస్థయొక్క నిర్మాణం దెబ్బతినేలా చేస్తాయి.

పెర్కిన్సస్ మారినస్ అనే శిలీంద్రాలు (%టబఅస్త్రబం%) మరియు ప్రోటోజోవన్ పరాన్నజీవి మిన్చినియా నెల్సోని వల్ల కలిగే వ్యాధుల కారణంగా గుల్లల యొక్క ఉత్పత్తులు భారీగా తగ్గుదల కావడం సమశీతోష్ణ దేశాల నుండి నివేదించబడ్డాయి.



క్రాసోస్ట్రియా ఆయిస్టర్స్ (గుల్లల) పంటకోతకు సిద్ధంగా ఉన్న రైతు

## క్రాసోస్ట్రియా ఆయిస్టర్స్ (గుల్లల) పంటకోత

కండీషనల్ ఇండెక్స్ ఎక్కువ విలువ ఉన్నప్పుడు గుల్లల పంటను కోస్తారు. టుటికోరిన్‌లో మార్చి-ఏప్రిల్ మరియు ఆగస్టు-సెప్టెంబర్‌లలో మంచి గుల్ల మాంసం దిగుబడి లభిస్తుంది. కేరళలో వెంబనాడ్ మరియు చెట్టువా నదీముఖద్వారంలో మే నెలలో, అష్టముడి సరస్సులో ఆగస్టు-అక్టోబర్‌లో పంట కోత చేయడం అనువైనది. సాధారణంగా బీజకోసం గుడ్లు పెట్టడానికి ముందు కండిషన్ ఇండెక్స్ యొక్క అధిక సూచిక లభిస్తుంది.



సాంప్రదాయ పద్ధతిలో రాప్టుల ద్వారా పంటకోత చేయబడిన క్రాసోస్ట్రియా ఆయిస్టర్స్ (గుల్లలు)

## పంటకోత తర్వాత ప్రక్రియలు

### డెప్యూరేషన్ (శుద్ధీకరణ)

గుల్లలు, ఇతర ఫిల్టర్-ఫీడింగ్ జాతుల మాదిరిగానే, వాటి శరీరంలో వ్యాధికారక సూక్ష్మజీవులను కలిగి ఉంటాయి. వీటిలో బాక్టీరియా జాతులైన విబ్రియో, సాల్మోనెల్లా మరియు ఎస్చెరిషియా (కోలిఫాం రకం) ఉండవచ్చు. డిప్యూరేషన్ ప్రక్రియ ద్వారా పరిమితులను అనుమతించదగిన స్థాయిలకు బ్యాక్టీరియా తగ్గించబడడమే కాకుండా మలవిసర్జక పదార్థాలు, ఇసుక లాంటి కణాలు  కూడా గుల్లల ఆహార నాళం నుండి తొలగించబడతాయి. శుభ్రపరిచే ట్యాంకులలో 24 గంటలపాటూ గుల్లలను ఫిల్టర్ చేసిన సముద్రపు నీటి ధార క్రింద ఉంచుతారు. దాదాపు 10-20% నీరు మారుస్తూ ఉంటారు. 12 గంటల తర్వాత ట్యాంక్‌లోని నీటిని తీసివేసి, గుల్లలను బలమైన జెట్ ద్వారా శుభ్రం చేయడంవలన పేరుకుపోయిన మలాన్ని తొలగిస్తారు. ట్యాంకులను మళ్ళీ ఫిల్టర్ చేసిన సముద్రపు నీటితో నింపి మరో 12 గంటల పాటూ ఇదే ప్రక్రియను నిర్వహిస్తారు. తరువాత ట్యాంకులను ఖాళీ చేసి, ఫిల్టర్ చేసిన సముద్రపు నీటి జెట్‌తో శుభ్రపరుస్తారు. గుల్లలను 3 పిపిఎమ్ క్లోరినేటెడ్ సముద్రపు నీటిలో ఒక గంట పాటు ఉంచి, ఆపై మార్కెటింగ్ చేయడానికి ముందు మరోసారి ఫిల్టర్ చేసిన సముద్రపు నీటిలో కడుగుతారు.



**క్రాసోస్ట్రియా ఆయిస్టర్స్ (గుల్లల) శుద్ధీకరణ**

### రవాణా మరియు నిల్వలు

తేమ మరియు చల్లని పరిస్థితులలో ఉంచిన గుల్లలు చాలా రోజులదాకా తాజాగా ఉంటాయి. అయితే ఇది పంట కోసిన మూడు రోజుల లోపు వినియోగదారునికి చేరుకోవడం మంచిది. తడి గోనె సంచులలో ప్యాక్ చేసిన గుల్లలు 25-30 గంటలలో సురక్షితంగా ఎటువంటి హాని లేకుండా రవాణా చేయవచ్చు అని అధ్యయనాలు చెబుతున్నాయి.

## పంట కోత తదుపరి వివరాలు



## ఒక నమూనా గుల్లల సాగు వ్యవస్థ యొక్క ఆర్ధిక విశేషాలు
## నదీముఖద్వారా ప్రాంతంలో రాక్ అండ్ రెన్ పద్ధతి ద్వారా
## గుల్లల సాగు ప్రదేశం కొలతలు – 5 మీ. X 5 మీ.
## రెన్ 300 సంఖ్యలు

| | | | |
|---|---|---|---|
| **1. స్థిర వ్యయం (ముడిసరుకుల వ్యయం)** | | | |
| **సరుకు** | **సంఖ్య** | **రేటు** | **మొత్తం ఖర్చు** |
| వెదురు స్తంభాలు (16 స్తంభాలు + 14 అడ్డంగా స్తంభాలు) | 30 | 150 | 4500 |
| పగ్గం/తాడు (పొలం నిర్మాణం) 3 మి.మీ. | 2 kg | 150 | 300 |
| పగ్గం/తాడు రెన్ తయారీ 3 మి.మీ. | 6 Kg | 150 | 900 |
| **మొత్తం** | | | **5700** |
| **II. రోజువారీ ఖర్చులు** | | | |
| గుల్ల యొక్క పెంకులు | 1500 | 25 పైసలు | 375 |
| రెన్ తయారీ | 300 | 1 | 300 |
| సాగు ప్రదేశం నిర్మాణం | 2 కూలీలు | 800 | 800 |
| పంట కోత | 4 కూలీలు | 1600 | 1600 |
| పడవ అద్దె ఖర్చు | 5 ట్రిప్పులు | 500 | 500 |
| వ్యాపారం (పెంకుతో) | 4500 | 1 | 4500 |
| **మొత్తం** | | | **8075** |
| **I. స్థిర వ్యయం (ముడిసరుకుల ఖర్చు)** | | | |
| **III. లేబర్ ఖర్చులు (మాంసం వెలికి తీయడం)** | | | |
| పెంకునుండి మాంసం వెలికి తీయుటకు ఖర్చు | 120 Kq | 20 | 2400 |
| ఇంధన ఖర్చు | | 400 | 400 |
| మార్కెటింగ్ | రూ. 5 /kq | 120 | 600 |
| **మొత్తం** | | | **3400** |
| **మొత్తంఆర్థికవ్యయం**<br>పెంకుతో సహా (I+II)=5700+8075= రూ. 13775<br>వెలికితీసిన మాంసం (I+ I+III)=5700+3575+3400= రూ.12675 | | | |
| **మొత్తం ఉత్పత్తి** | | | |
| పెంకు సహితంగా | ఒక రెన్ కు 5 Kg చొప్పున | 300 | 1500 |
| ఒక గుల్ల నుండి | ఒక రెన్ కు 15 సంఖ్యల చొప్పున | 300 | 4500 |
| వేడిని ఉపయోగించి వెలికి తీసిన మాంసం | 8 % | | 120 |
| **స్థూల ఆదాయం** | | | |
| పెంకు సహితంగా | 4500 | 10 | 45000 |
| వేడిని ఉపయోగించి వెలికి తీసిన మాంసం | 120 | 325 | 39000 |
| **నికర లాభం**<br>పెంకు సహితంగా = రూ. 31225<br>వెలికి తీసిన మాంసం = రూ. 26325 | | | |

# గ్రీన్ మస్సెల్ (ఆకుపచ్చ చిప్పల) పెంపకం

ఇందిర దివిపాల, జాస్మిన్ ఎఫ్., ఎమ్. కె. అనిల్, పి. గోమతి, రవి కె. అవధానుల, ఆర్. డి. సురేష్, పద్మజ రాణి ఎస్., భాస్కర్ రావు పి.

గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం మానవ జనాభా క్రమేపి పెరుగుతోంది. అయితే ఈ క్రమంలో దీనికి అందించాల్సిన మాంసకృత్తుల సరఫరా కూడా ఎక్కువవుతూ వస్తోంది. ఈ ప్రోటీన్ డిమాండ్‌లను తీర్చడంలో సముద్రపు చిప్పల జాతులు, ముఖ్యంగా పెర్న విరిడిస్ (గ్రీన్ మస్సెల్ / ఆకుపచ్చ చిప్పల) యొక్క పెంపకం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఆయిస్టర్, పెర్న విరిడిస్ మరియు క్లామ్స్ వంటి ద్విపటల జాతులు (బైవాల్వ్) అత్యంత ముఖ్యమైన సాగు చేయదగిన జీవులుగా ప్రపంచవ్యాప్తంగా పరిగణించబడుతున్నాయి. మస్సెల్ సాగు యొక్క ప్రస్తావన పదమూడవ శతాబ్దపు చరిత్రలో కూడా కనబడుతోంది. ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో వీటిని సాగు చేస్తున్నా, బ్లూ పెర్న విరిడిస్ - మైటిలస్ ఎడులిస్ జాతుల పెంపకం మాత్రం ఎక్కువగా కనిపిస్తోంది. చైనా, కొరియా, స్పెయిన్, నెదర్లాండ్స్, డెన్మార్క్, ఫ్రాన్స్ మరియు న్యూజిలాండ్ వంటి దేశాలు మస్సెల్స్ యొక్క ప్రధాన ఉత్పత్తిదారులు. 1997 వ సంవత్సరంలో, ప్రపంచవ్యాప్తంగా చెయ్యబడిన 1.1 మిలియన్ టన్నుల మొత్తం మస్సెల్స్ ఉత్పత్తిలో చైనా అత్యధిక స్థానంలో ఉంది (దాదాపు 400,000 టన్నులు). భారతీయ పెర్న విరిడిస్ పరిశ్రమ తక్కువ స్థాయిలో కేవలం దాదాపు 20,000 టన్నులు మాత్రమే ఉత్పత్తి చేసింది. వీటిలో, పెర్న విరిడిస్ మరియు పెర్న ఇండికా అత్యధికంగా సాగు చేయబడే జాతులు. కేంద్ర సముద్ర మత్స్య పరిశోధన సంస్థ (సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (CMFRI) పెర్న విరిడిస్ కల్చర్ కోసం పర్యావరణ అనుకూల పద్ధతులను అభివృద్ధి చేసి, కేరళలోని అన్ని తీరప్రాంత జిల్లాల్లో దీని సాగుని ప్రాచుర్యంలోకి తెచ్చే ప్రయత్నాలను చేపట్టింది.

## పెర్న విరిడిస్ (గ్రీన్ మస్సెల్) సాగు యొక్క పరిధి

కేరళ రాష్ట్రంలో పెర్న విరిడిస్ వనరులు పుష్కలంగా ఉన్నాయి. ఇందులో పెర్నా విరిడిస్ (గ్రీన్ మస్సెల్/ఆకుపచ్చ చిప్పలు) మరియు పెర్నా ఇండికా (బ్రౌన్ మస్సెల్) అనే రెండు జాతుల లభ్యత సమృద్ధిగా రాతి తీరాల వెంబడి ఉన్నాయని సర్వే ద్వారా కనుగొనబడింది. గ్రీన్ మస్సెల్ సర్వసాధారంగా దొరుకుతూ, బ్రౌన్ మస్సెల్ మాత్రం ఎక్కువగా పశ్చిమ తీరంలోని కేప్ కొమోరిన్ నుండి కొల్లాం యొక్క దక్షిణ తీర ప్రాంతం వరకు పరిమితంగా వ్యాప్తి చెంది ఉన్నాయి. ప్రతి ఏటా ఈ ప్రాంతాల నుండి దాదాపు 15000 టన్నుల పెర్న విరిడిస్ (ఆకుపచ్చ చిప్పలు) పట్టుబడుతున్నాయి. ప్రతి సంవత్సరం, ఋతుపవనాల చివరి కాలంలో మొత్తం కేరళ తీరం వెంబడి మస్సెల్స్ యొక్క అంకురాలు అధికంగా ఉంటాయి. ఈ అంకురాలను సాగుకు ఉపయోగించవచ్చు (ఇటీవలి కాలంలో కేరళలో పెర్న విరిడిస్ (ఆకుపచ్చ చిప్పలు) విత్తన వనరుల అంచనా కోసం అనుబంధాన్ని చూడండి). వీటిని సాగు చేసే పద్ధతిలో 4-5 నెలలలోపు ఉండే పరిమాణం 55-70 మి.మీ. ఉంటూ పంటకోతకు అనుకూలంగా ఉంటాయి.

కేరళలోని చాలా నదీముఖ ప్రాంతాలలో మస్సెల్స్ విజయవంతంగా కల్చర్ చేయవచ్చునని ప్రయోగాలు సూచిస్తున్నాయి. ఈ వ్యవసాయ కార్యకలాపాలు నవంబర్ నుండి మే నెలల మధ్యన చెయ్యడం ఉత్తమం ఎందుకంటే పర్యావరణ పరిస్థితులు

తోడ్పడుతూ మంచి పెరుగుదల మరియు మనుగడకు అనుకూలంగా ఉంటాయి. అదే విధంగా కేరళలో, అరేబియా సముద్రం ఆనుకుని తీరం కలిగిన ప్రాంతాలలో అక్టోబర్ నుండి మే నెలల నడిమి చేసే మస్సెల్స్ సాగు ఉపయోగకరమైనది.

1970 దశకం మొదటి భాగంలోనే CMFRI సంస్థచే మస్సెల్స్ పెంపకం యొక్క సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెయ్యబడింది. అప్పటినుండి ఈ సాంకేతికతలను వాణిజ్యపరంగా ఉత్పత్తి చెయ్యడం కోసం ఎప్పటికప్పుడు సంస్కరిస్తూ వస్తున్నారు. భారతదేశంలోని పశ్చిమ తీరం వెంబడి వివిధ నదీముఖ ప్రాంతాలపై స్థాన పరీక్షలు మరియు వరుస ప్రయోగాలను CMFRI నిర్వహించింది. ర్యాక్ మరియు రోప్ పద్ధతిని ఉపయోగించి నదీముఖ ప్రాంతాలలో పెర్న విరిడిస్ కల్చర్ కోసం స్థానపరీక్షలు కేరళలో నిర్వహించబడ్డాయి.

కాలికట్ ప్రాంతంలో ఉన్నటువంటి CMFRI యొక్క కాలికట్ రీసెర్చ్ సెంటర్ ఉత్తర కేరళ ప్రాంతంలో మత్స్యకారుల ప్రమేయంతో చిన్న తరహాలో పెర్న విరిడిస్ కల్చర్ పద్ధతులను విస్తరించేందుకు చర్యలు తీసుకుంది. ఈ పరిశోధనా కేంద్రం 1995-96 సమయంలో ధర్మాడం నదీముఖప్రాంతంలో పెర్న విరిడిస్ సాగుని విజయవంతంగా చేయడం ద్వారా స్థానిక మత్స్యకారుల్లో కొంత అవగాహన కలిగించింది. 1996-97లో ఇరవై ఐదు మంది మత్స్యకార వనితల బృందంతో పాడన్న ప్రాంతంలో పెద్ద ఎత్తున పెర్న విరిడిస్ కల్చర్ జరిగింది. ఈ కార్యక్రమానికి DWCRA ద్వారా ఆర్థిక సహాయం అందించబడింది. ఉత్తర కేరళలోని తీరప్రాంతాలలో అందుబాటులో ఉన్న నీటిని ఉపయోగించుకుని పెర్న విరిడిస్ కల్చర్ లాభదాయకంగా చేపట్టవచ్చునని ఈ కార్యక్రమం నిరూపించింది. మధ్య కేరళలో ఇది 1997లో త్రిచూర్ జిల్లాలోని చెట్టువా ప్రాంతంలో ప్రదర్శించబడి, మునంబమ్ మరియు సతార్ ద్వీపం యొక్క సమీప ప్రాంతాల వరకు కూడా విస్తరించబడింది.

1970వ దశకంలో CMFRI యొక్క విళింజం మరియు కాలికట్ కేంద్రాలు మస్సెల్స్ యొక్క బహిరంగ సాగు పద్ధతులని ప్రారంభించాయి. ఇటీవల, అలెప్పీ సమీపంలోని అంధకరణాజీ నుండి లాంగ్ లైన్ పద్ధతిలో చిన్నతరహా సాగుకూడా జరిగింది. 1998-99 సమయంలో, వైపిన్ ద్వీపానికి చెందిన మత్స్యకారుల బృందం నరక్కల్ ప్రాంతంలో తెప్పలని అనుసంధానం చేస్తూ జరిపే మస్సెల్ సాగుని ప్రారంభించేందుకు చొరవ తీసుకున్నారు. దీనికి CMFRI సాంకేతిక సహకారం అందించింది. ప్రస్తుతం కేరళ రాష్ట్రానికి చెందిన మస్సెల్ ఉత్పత్తి దాదాపు 20,000 టన్నులుగా అంచనా వేయబడింది.

### ప్రత్యేక లక్షణాలు

యవ్వనంలో ఉన్న ఆకుపచ్చ మస్సెల్ యొక్క బయటి పెంకు రంగు అందమైన ఆకుపచ్చగా వుండి, అది పెరుగుతున్న కొద్దీ నీలం-ఆకుపచ్చగా మారుతుంది. బ్రౌన్ మస్సెల్ యొక్క పెంకు రంగు ముదురు గోధుమ రంగులో ఉంటుంది. పెంకు లోపలి భాగం మాసిన తెలుపు రంగులో ఉంటూ రెండు జాతులలో కూడా మెరుస్తూ ఉంటుంది. సమాన పరిమాణంలో ఉన్న రెండు చిప్ప ఆకృతులు అంతర్గత అవయవాలను రక్షిస్తాయి. పెంకులు మందంగా, సమానంగా, సరైన పొడవుతో, త్రిభుజాకారంలో అండాకారంలో ఉంటాయి. వాటి ముందు భాగంలో అతుక్కుని ఉంటాయి. పెంకు యొక్క వెనుక భాగం దాదాపు గుండ్రంగా ఉంటుంది.

| **నిర్ధారణ లక్షణాలు** | **పెర్నా విరిడిస్ (లిన్నేయస్, 1758)** | **పెర్నా ఇండికా (కురియకోస్ & నాయర్, 1976)** |
|---|---|---|
| సాధారణ పేరు | గ్రీన్ మస్సెల్ | బ్రౌన్ మస్సెల్ |
| బయటి పెంకు రంగు | ఆకుపచ్చ / నీలి ఆకుపచ్చ | ముదురు గోధుమ రంగు |
| డోర్సల్ లిగమెంటల్ మార్జిన్ | వంగి ఉంటుంది | నిటారుగా ఉంటుంది |
| మధ్య డోర్సల్ మార్జిన్ | విల్లు ఆకృతిలో ఉంటుంది | కోణీయంగా |
| వెనుక అంచు | గుండ్రంగా | గుండ్రంగా |
| క్రింది భాగపు అంచు | పుటాకారంగా | నిటారుగా |
| మాంటిల్ భాగపు అంచుల రంగు | పసుపు పచ్చ | గోధుమ రంగు |
| ఎక్స్ కరెంట్ ఎపర్చర్ ఓపెనింగ్ | నోటి భాగం గుండ్రంగా వెడల్పుతో ఉంటుంది. మాంటిల్ భాగానికి వెళ్లే మార్గం చిన్నదిగా; విభాజకం వలన వేర్వేరుగా, పురీషనాళం మరియు వెనుక భాగంలో అడక్టర్ అవయవం రంధ్రం గుండా కనిపించదు | కుహరంలోకి నోరు మరియు మార్గం ఒకే వెడల్పుతో ఉంటాయి; పురీషనాళం మరియు వెనుకటి అడక్టర్ తెరవడం ద్వారా బయటికి కనిపిస్తుంది. |
| క్రింది మాంటిల్ యొక్క అంచు | క్రిందిభాగాన వెనుకనుండి ఉండే మడతలాంటి అంచులు సన్నగా ఉంటాయి, మృదువుగా, సాగే గుణం కలిగి, టెంటకిల్స్ ఇంకా | వెనుక అంచు యొక్క లోపలి మడత చాలా మందంగా; సాగే విధంగా కాకుండా దృఢంగా |
| | పాపిల్లా లాంటి భాగాలు ఉండవు | ఉంటుంది; 18 - 22 మందపాటి శాఖల టెంటకిల్స్ ఉంటాయి |
| వెనుక బైసల్ రిట్రాక్టర్లు | మందపాటి కట్టలుగా పొట్టిగా రెండు ఉంటాయి; వెనుక నుండి ముందుకి 'V' ఆకృతిలో ఒక కత్తిలాగా విస్తరించి ఉంటుంది | మందపాటి కట్టలుగా పొట్టిగా రెండు ఉంటాయి; వెనుక నుండి ముందుకి 'W' ఆకృతిలో ఒక కత్తిలాగా విస్తరించి ఉంటుంది |



పెర్న విరిడిస్



పెర్న ఇండికా

### పీ. విరిడిస్ (ఆకుపచ్చ చిప్పల) యొక్క విస్తరణ

పెర్న విరిడిస్ లేదా ఆకుపచ్చ- అంచుల చిప్పల జాతులు న్యూజిలాండ్ ప్రాంతంలో మాత్రమే పరిమితంగా కనిపిస్తాయి, ఆకుపచ్చ మస్సెల్ (పీ. విరిడిస్) ఇండో-పసిఫిక్ ప్రాంతం అంతటా విస్తృతంగా కనిపిస్తాయి. ఇది చైనా, జపాన్, పెర్షియన్ గల్ఫ్, ఇండోనేషియా, హాంకాంగ్ మరియు పసిఫిక్ దీవులలో ఉన్నట్లు నమోదు చేయబడింది. పెర్నా ఇండికా జాతి భారత తీరంలో మాత్రమే కనిపిస్తుంది. పెర్నా జాతులు ఆఫ్రికన్ ఖండంలోని తీరప్రాంతాలలో, దక్షిణ అమెరికా మరియు శ్రీలంకలో వ్యాప్తి చెంది ఉన్నాయి.

పెర్నా విరిడిస్‌ను (ఆకుపచ్చ చిప్పలు) మలయాళంలో “కల్లుమెక్కై/ కదుక్క/చిప్పి” అని పిలుస్తారు. ఆకుపచ్చ చిప్పలు మరియు బ్రౌన్ మస్సెల్ పెర్నా ఇండికా భారత తీరప్రాంతాల్లో అందుబాటులో ఉన్నాయి. కేరళ తీరం వెంబడి, కొడువల్లి, మాహే, చొంబాల, మూడాడి, తిక్కోడి, ఎళత్తూర్, చలియం మరియు సౌత్ బీచ్, అంచంగడి, ఈత్తై, నరక్కల్, చెల్లానం, అందకారనారి, అరక్కల్, పరిమానం, పోర్ట్ కొల్లాం మరియు నెండకరలా0టి ప్రధాన స్థానాలలో విస్తృతంగా కనిపిస్తాయి.

కర్నాటక తీరం వెంబడి పీ. విరిడిస్ (ఆకుపచ్చ చిప్పల) ప్రదేశాలు ఎక్కువగా సబ్‌టైడల్ బెడ్‌లలో కనిపిస్తాయి. ఉచ్చిల, సోమేశ్వర, సూరత్‌కల్, మతుకోపాల్, మల్పే, కూండాపూర్, బైందూర్, భత్కల్, బసల్దుర్గ, ధారేశ్వర్, గోకర్న్, రామక్కల్, కోడర్, కరుంగడి, కార్వార్, అంగోలా మరియు గంగోలి ప్రాంతాల్లో ప్రధాన వనరులుగా ఇవి వ్యాప్తి చెంది ఉన్నాయి.

గోవా ప్రాంతంలో మపుసా, పంజిమ్, మార్గోవా మరియు కెనకోనాలో మస్సెల్స్ దిబ్బలు గమనించబడ్డాయి. మహారాష్ట్ర తీరం వెంబడి రాతి తీర ప్రాంతాలలో అలాగే చిన్న చిన్న నదీప్రవాహాల్లో కూడా ఇవి కనిపిస్తాయి. మహారాష్ట్రలో దహెూయ్, జైగడ్, కల్బాదేవి, భాత్యే, పూర్ణగడ్ తారాముంబ్రి, దేవ్‌గడ్, చౌల్, అలీబాగ్ మరియు ఉరార్‌లలో విస్తృతమైన పెర్నా విరిడిస్ వనరులు అందుబాటులో ఉన్నాయి. గుజరాత్ ప్రవాహక ప్రాంతాలైన సిక్కా, బైడ్, సేమ్, సచానా మరియు ద్వారక సమీపంలోని జామ్‌నగర్ ప్రాంతంలో వీటి లభ్యత తక్కువగా ఉంటుంది.

తమిళనాడు, పాండిచ్చేరి మరియు ఆంధ్రప్రదేశ్‌లలో వీటి లభ్యత అరుదుగా ఉన్నట్లు తెలుస్తోంది. అయినప్పటికీ, చునంబరు వాగు, ఎన్నూరు, కండలేరు, విశాఖపట్నం, కాకినాడ, నెల్లూరు, వుడుకున్నపల్లి, పాతపాలెం మరియు పొన్నపూడిలో పెర్నా

విరిడిస్ (ఆకుపచ్చ చిప్పల) వనరులను గమనించారు. చిల్కా సరస్సులో మస్సెల్స్ తక్కువగా ఉన్నట్లు నివేదించబడింది. అండమాన్ మరియు నికోబార్ దీవులలోని కొన్ని ప్రదేశాలలో చిన్న మోతాదులో పెర్నా విరిడిస్ (ఆకుపచ్చ చిప్పల) దిబ్బలు గమనించబడ్డాయి. లక్షద్వీప్ దీవులలో ఇవి నమోదు చేయబడలేదు.

### భారత తీరప్రాంతంలో / వ్యవసాయానికి అనువైన ప్రాంతంలో ముస్సెల్ విత్తనాల లభ్యత.

| రాష్ట్రం | ప్రాంతాలు |
|---|---|
| కేరళ | అష్టముడి సరస్సు, తంగసెర్రీ ప్రాంతం, అజీకోడ్. మలియాంకర, సతార్ ద్వీపం, చేటువ, పొన్నాని, కడలుండి, ధర్మాడం, వలపట్టణం, పడన్న, నీలేశ్వరం మొదలైనవి. |
| కర్నాటక | ముల్కీ, సూరత్కల్, త్రైసి, బైందూర్, గోకర్న్, బెలికరి, అర్గా, అమదల్లి, హర్వాడ, కన్వర్, మంజలి మొదలైనవి. |
| తమిళనాడు | కొలెరూన్ నదీముఖం, గాడిలం, కోవళం, కడియపట్నం, కోచెల్, కొడిమున, వనియాకుడికురుంపన, మేలెమిదయం, ఆజిమల, పులింకిడి, ముల్లోర్ మొదలైనవి. |
| పాండిచ్చేరి | కడలూరు |
| ఆంధ్ర ప్రదేశ్ | భీమునిపట్టణం, కాకినాడ, దొమ్ములపేట, చినమైలవారిలంక మొదలైనవి |
| మహారాష్ట్ర & గోవా | భాత్యే కాలువ, కల్బాదేవి కాలువ, జైగడ్, దభాల్, పూర్ణగడ్, బుధల్ తీరం, తుల్సుండే మొదలైనవి |
| అండమాన్ & నికోబార్ దీవులు | సిప్పిఘర్, బింబల్టన్, కల్పతేర్, గరచర్మ, మిట్టగారి, హాథిటోప్, నార్త్ బే, మిన్నీ బే మొదలైనవి. |
| గుజరాత్ | నవబందర్ |
| ఒరిస్సా | గోపాల్పూర్ ఓడరేవు (బద్రాజ్‌పల్లి), గోపాల్పూర్ తీరం రాతి ప్రాంతాలు, గోపాల్పూర్ లోతట్టు ప్రాంతపు నీళ్లు, బహుదా నదీముఖం మొదలైనవి. |

### ప్రపంచంలోని కొన్ని సాధారణ మస్సెల్ జాతులు

| శాస్త్రీయ నామం | సాధారణ పేరు | దేశం |
|---|---|---|
| పెర్నా విరిడిస్ | గ్రీన్ మస్సెల్ | భారతదేశం, చైనా, ఇండోనేషియా, మలేషియా, ఫిలిప్పీన్స్, సింగపూర్, థాయిలాండ్ |
| పెర్నా ఇండికా | బ్రౌన్ మస్సెల్ | భారతదేశం, సౌత్ ఆఫ్రికా |
| పెర్నా కెనాలిక్యు లస్ | గ్రీన్ లిప్డ్ మస్సెల్ | న్యూజిలాండ్ |
| మైటియస్ ఎడులిస్ | బ్లూ మస్సెల్ | చైనా, కొరియా (ప్రతినిధి) |

### పీ. విరిడిస్ (ఆకుపచ్చ చిప్పల) పెంపకం మరియు పంటకోత

భారతదేశంలో ఈ దశాబ్దపు ప్రారంభంలో కోత ద్వారా జరిగిన సహజ ఉత్పత్తి వార్షికంగా 10,000 టన్నులు అయితే 2002 సంవత్సరం నాటికి తీరప్రాంత జలాల్లో మస్సెల్ పెంపకం (సాగు మరియు పంటకోత ద్వారా) జరిగిన ఉత్పత్తి రెట్టింపు అయింది. కేరళలో సాంప్రదాయ పద్ధతులలో చేసే మస్సెల్ పంటకోత తీరం వెంబడి మాత్రమే ఉండేది కానీ ఇప్పుడు మొత్తం రాష్ట్రంలో వ్యాపించి అభివృద్ధి చెందింది. సముద్ర రాష్ట్రాలలో, మొత్తం మస్సెల్ ఉత్పత్తిలో 95% వాటాతో కేరళ రాష్ట్రం మొదటి స్థానంలో ఉంది. 2005-06 సంవత్సరంలో వీటి యొక్క ఉత్పత్తి 10060 టన్నులు.

### ఆహారం మరియు ఆహార గ్రహణ విధానాలు

పెర్నా విరిడిస్ ఒక సస్పెన్షన్ ఫీడర్ అంటే నీటిలో తిరిగే కరిగిన పదార్థాలని లోపలికి జొప్పించే జీవి. ఈ జాతి చిన్న పరిమాణం గల జంతు ప్లవకాలని, వృక్ష ప్లవకాలని (ఆల్గే) మరియు ఇతర సేంద్రియ పదార్థాలని ఆహారంగా తీసుకునే జీవి.

### అభివృద్ధి

గ్రీన్ మస్సెల్ నెలకు 8 నుండి 13.5 మి.మీ. చొప్పున పొడవు పెరుగుతూ వేగవంతమైన అభివృద్ధిని చూపుతుంది. సగటు కల్చర్ వ్యవస్థలలో గ్రీన్ మస్సెల్ 5 నెలల వ్యవధిలో 36.4 - 40 గ్రా బరువుతో 80-88 మి.మీ. పొడవును కలిగి మరియు బ్రౌన్ మస్సెల్ 25-40 గ్రా. బరువుతో 65 మి.మీ. పొడవు పెరుగుతాయి. సాగు వ్యవస్థల ద్వారా ఉత్పత్తి చేసిన మస్సెల్స్‌లో మాంసం యొక్క సగటు తినదగిన భాగం 34.5% - 40.5% వరకు ఉంటుంది. అదే సహజ వాతావరణంలో పెరిగే చిప్పలలో మాంసంలో 27.2% -33.3% భాగం తినదగినదిగా ఉంటుంది. పొడవు మరియు బరువు ద్వారా గణించే పెరుగుదల ఒక కల్చర్ వ్యవస్థ యొక్క సమర్థతను అంచనా వేయడానికి అత్యంత ముఖ్యమైన ప్రమాణాలుగా చెప్పవచ్చు.

నీటి నాణ్యత, ఆహార లభ్యత, స్థిరీకరణ సాంద్రత, నీటి ప్రవాహం మరియు అలల తాకిడి వంటి అనేక పర్యావరణ కారకాలచే మస్సెల్ యొక్క పెరుగుదల ప్రభావితమవుతుంది.

### పునరుత్పత్తి

ఈ జాతిలోని లింగాలు వేరుగా ఉంటాయి మరియు ఫలదీకరణం బాహ్యంగా జరుగుతుంది. పరిపక్వమైన స్త్రీలింగ జీవి యొక్క గోనాడ్ రంగు ప్రకాశవంతమైన నారింజ-ఎరుపుగా ఉండి, అదే పుంలింగ జీవికి లేత పసుపు రంగుతో సులభంగా గుర్తించే విధంగా ఉంటుంది.

| దశ | పుంలింగ జీవి | స్త్రీలింగ జీవి |
|---|---|---|
| I (అపరిపక్వ) | చలనం లేని శుక్రకణం | ఆకారం లేని అండం |
| II (పరిపక్వత జరుగుతున్న సమయం) | చలనం లేని శుక్రకణం | అండాశయంలో కణాంకురణం |

| | | |
|---|---|---|
| III (పరిపక్వమైనది) | కదిలే శుక్రకణం | గోళాకార అండాశయం |
| IV (పాక్షికంగా విడుదల చేసాక) | కదిలే శుక్రకణంలో కణజాలాలు | గోళాకార అండాలు మరియు పగిలిన కొన్ని అండాలు |
| V (మొత్తం విడుదల చేసిన స్థితి) | పగిలిన కణజాలాలు | పగిలిన కణజాలాలు |
| నిర్దిష్టంగా లేని స్థితి | భేదం అసాధ్యం | |

మస్సెల్స్ కేవలం రెండు నెలల్లో (15–28 మి.మీ.) లైంగిక పరిపక్వతను పొందుతాయి. కేరళలో అండోత్పత్తి కాలం జనవరి నుండి సెప్టెంబరు దాక విస్తరించబడి జూన్–సెప్టెంబర్ మధ్యకాలంలో అత్యధికంగా ఉంటుంది.




**పీ. విరిడిస్ (ఆకుపచ్చ చిప్పల / గ్రీన్ మస్సెల్) యొక్క జీవ చక్రం**

**1. అండాలు 2. శుక్రకణాలతో కూడిన అండాలు 3. 3–9 ప్రారంభ అభివృద్ధి దశలు 10. ట్రోకోఫోర్ 11. వేలీజర్ 12. కన్ను/అంబో దశ 13. ప్లాంటీగ్రేడ్ 14. స్పేట్ 15. వయోజన దశ**

| కండిషన్ ఇండెక్స్ | |
|---|---|
| * | *కండిషన్ ఇండెక్స్ = (పొడి మాంసం బరువు X 1000)/షెల్ కుహరం యొక్క వాల్యూమ్* |
| ** | *తినదగిన శాతం = మాంసం బరువు X 100/మొత్తం మస్సెల్ బరువు* |
| * | *కండిషన్ ఇండెక్స్ సాధారణంగా పునరుత్పత్తి చక్రానికి సంబంధించినది. మస్సెల్ యొక్క స్థితిని, కొవ్వు స్థాయిని లేదా మాంసం కుహరాన్ని ఎంత మేరకు నింపుతుందో సూచించే పారామితిని కండిషన్ ఇండెక్స్ అంటారు. దీని ఆదర్శ పరిమితి సూచిక 70 –140. అండోత్పత్తి ప్రారంభించని దశలో ఇది ఎక్కువగా ఉంటుంది.* |
| ** | *తినదగిన శాతం – ఎడిబిలిటీ శాతం ఎక్కువగా ఉంటే మస్సెల్స్ యొక్క పంటకోత చేయవచ్చు. తినదగిన శాతం 20 – 45% పరిధిలో ఉంటుంది.* |

పునరుత్పత్తి చక్రంలో నాలుగు ప్రధాన దశలు ఉంటాయి. అవి విశ్రాంతి/నిద్రాణ స్థితి, అభివృద్ధి చెందడం, పక్వత చెందడం మరియు అండోత్పత్తి చెయ్యడం. బాహ్య ఫలదీకరణం తరువాత, ఇది 15–35 రోజులలో పెడివెలిజర్ స్థితిని పొందుతుంది. బైసస్ పోగుల ద్వారా పెడివెలిజర్ ఆధార ఉపరితలాలని అదిమిపట్టి స్పేట్‌గా రూపాంతరం చెందుతుంది. ఒకసారి స్థిరమైన నివాసం జరుపుకున్నాక జూలై నుండి సెప్టెంబర్ వ్యవధి మధ్యలో అండోత్పత్తికి అడుగులు వేస్తుంది. సెప్టెంబరు నెల వచ్చేసరికి సమర్ధవంతంగా అండోత్పత్తి చేసే దశకి చేరుకుంటుంది.

## సాగు సాంకేతికతలు

### సైట్ ఎంపిక

బలమైన అలల తాకిడి లేని సముద్ర ప్రాంతం మరియు నదీముఖ ప్రాంతాలు ఈ సాగుకి అనుకూలమైన స్థలాలు. తేటగా ఉండే నీరు, ఎక్కువ మోతాదులో ప్లవకాల లభ్యత (17–40గ్రా క్లోరోఫిల్ /L) కలిగిన ప్రదేశాలు అనువైనవిగా చెప్పవచ్చు. మితమైన నీటి ప్రవాహం (నీటి పోటు సెకనుకు 0.17 నుండి 0.25 మీటర్లు మరియు (టైడ్) ఆటు పోటు వద్ద సెకనుకు 0.25–0.35 మీటర్లు) ఉన్నప్పుడు అవసరమైన ప్లవకాలను ఆహారంగా సమకూర్చడం జరిగి, అనవసరపు మలినాలను, ఇంకా పెద్దపరిమాణపు ఇసుక రేణువులను అలలు శుభ్రం చేయడం వల్ల కల్చర్ వ్యవస్థ ఒక నిశ్చలమైన స్థితిలో ఉండే అవకాశం ఉంది. నీటిలో లవణీయత 27–35 పీపీటీ ఉంటూ ఉష్ణోగ్రత 26 – 32$^{o}$C పరిధిలో ఉండాలి. ఎంపిక చేసుకున్న ప్రదేశం దగ్గరగా గృహ, పారిశ్రామిక మరియు మురుగు కాలుష్యం లేకుండా ఉండాలి.

### బహిరంగ సముద్ర ప్రదేశంలో సాగు

బహిరంగ సముద్ర పెంపకంలో, బలమైన అలల తాకిడి మరియు ఉధృతి లేకుండా అధిక ప్రాధమిక ఉత్పాదకత ఉంటూ లోతు 5 మీటర్ల కంటే ఎక్కువగా ఉండాలి. లాంగ్ లైన్ మరియు తెప్పలలో చేసే పద్ధతులు బహిరంగ ప్రదేశాలలో అనువైనవిగా చెప్పవచ్చు. పొడవాటి రేఖలపై పెరిగిన మస్సెల్స్ సహజంగా దొరికే మస్సెల్స్ తో పాటూ ఇతర ఫౌలింగ్ జీవులు పోగు అవ్వడం ద్వారా ఇబ్బంది పడతాయి. రోజువారీగా లభించే వస్తువులని సమర్ధవంతంగా వినియోగించి లాంగ్ లైన్లను మరియు

తెప్పలను తయారుచేసుకోవచ్చు. అయితే చేపల వేటతో పాటూ ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణాల వల్ల ఇవి ఎంత దృఢంగా నిలుస్తాయి అనేది అంచనా వేసుకోవాలి. సంరక్షిత ప్రదేశాల్లో ఉండే వాగులు పీ. విరిడిస్ సాగుకి అనుకూలమైన ప్రదేశాలుగా చెప్పవచ్చు.

### నదీముఖ ప్రదేశాలలో పెంపకం

బహిరంగంగా చేసే సాగు కంటే తక్కువ లోతు (<4m) కలిగి, ఉధృతి తక్కువగా ఉండే నదీముఖ ప్రాంతాలలో పీ. విరిడిస్ (ఆకుపచ్చ చిప్పల) పెంపకం సులభంగా చేయవచ్చు. ప్రాథమిక ఉత్పాదకత సమర్థవంతమైన రీతిలో ఉండడం వల్ల, సమాంతరంగా ఉండే తాళ్లపై మస్సెల్ జీవుల పెంపకం చేసినప్పుడు వాటికి దొరికే ఆహారం పుష్కలంగా ఉండి ఉత్పాదకతను పెంచుతుంది. ర్యాక్ కల్చర్ (అల్మారా లో అరల మాదిరిగా) పద్దతిని నదీముఖ ప్రాంతాలకు అన్వయించడం ఒక చక్కని ఉత్పత్తిని సాధిస్తుంది. వర్షాకాలంలో లవణీయతలో హెచ్చుతగ్గులు, గృహ మరియు పారిశ్రామిక వ్యర్థాల ద్వారా వచ్చే కాలుష్యం ఈ ప్రాంతాలలో వచ్చే ప్రధాన అడ్డంకులు.

### సాగు పద్ధతులు

పీ. విరిడిస్ (ఆకుపచ్చ చిప్పలని) సాగుని ముఖ్యంగా ఆన్–బాటమ్ (On-bottom) మరియు ఆఫ్–బాటమ్ (Off-bottom) అని రెండు పద్ధతులుగా వర్గీకరించవచ్చు. బాటమ్ సాగుని బ్రాడ్ కాస్ట్ పద్ధతిగా పిలుస్తారు. వివిధ ఆఫ్–బాటమ్ కల్చర్ పద్ధతుల్లో రాఫ్ట్, ర్యాక్, లాంగ్–లైన్ మరియు స్టేక్ అనబడే పరికరాలను ఉపయోగిస్తారు. ఇటువంటి పద్ధతులని హ్యాంగింగ్ లేదా సస్పెండెడ్ కల్చర్ పద్ధతిగా పేర్కొంటారు. ర్యాక్ లేదా స్తంభాలతో చేసే పద్దతిని ఏటవాలుగా తీరానికి దగ్గరగా ఉండే ప్రదేశంలో చేస్తారు. రాఫ్ట్ లేదా లాంగ్ లైన్ పద్ధతులు ముఖ్యంగా లోతుగా ఉండే నీటిప్రదేశాలలో అవలంబిస్తారు. ఈ పద్ధతులని ఈ క్రింది విధంగా వివరించవచ్చు.

### 1. ఇంటర్ టైడల్ పోల్ కల్చర్

ఫ్రాన్స్‌లో, 1235లో పాట్రిక్ వాల్టన్ అనే ఐరిష్ నావికుడు ఐగ్విల్లాన్ వాగులో జరిగిన ఓడ ప్రమాదంనుండి బయట పడినప్పుడు ఈ మస్సెల్ కల్చర్ ప్రారంభమైందని నమ్ముతారు. పక్షులను ఆకట్టడానికి అతను ఉంచిన చెక్క స్తంభాలు మరియు వలలపై మస్సెల్ జీవులు నివాసాన్ని ఏర్పరచుకొన్నట్లు గమనించాడు. అట్లాంటిక్ మరియు ఇంగ్లీష్ ఛానల్ తీరాలలో ఫ్రాన్స్‌లో ఉపయోగించిన పురాతన మరియు ప్రధాన పద్ధతి అయిన బౌకోట్ పద్ధతికి ఇది ఆధారం. ఈ పద్ధతి ఫ్రాన్స్‌లో బ్లూ మస్సెల్ (మైటిలస్ ఎడులిస్) పరిశ్రమ అభివృద్ధికి దోహదపడింది. బ్రిటనీ మరియు నార్మండీ తీరం వెంబడి ఇతర అనువైన అంతర ప్రాంతాలకు కూడా ఈ బౌకోట్ పద్ధతి విస్తరించింది. కొబ్బరిపీచుతో చేసిన తాడులపై మస్సెల్స్ యొక్క విత్తనాలను సేకరిస్తారు. ఒడ్డుకు దగ్గరగా ఈ బౌకోట్ పద్ధతిలో వరుసగా నిలువుగా స్తంభాలు అమర్చి, వాటి నడుమున ఒక స్తంభాన్ని వేరొక దానికి కలుపుతూ సమాంతరంగా కొబ్బరి తాడుల వరుసలను పేరుస్తారు. అంకురం కొన్ని నెలల వయస్సులో ఉన్నప్పుడు, వాటిని తాడుల నుండి వేరు చేసి, మెష్ ట్యూబ్‌లలో ఉంచి, పెరుగుదల కోసం బౌకోట్‌లకు బదిలీ చేస్తారు. ఈ పద్ధతిలో, మస్సెల్స్ జీవులని కలిగిన తాడులని పెద్ద పరిమాణంగల నిలువు స్తంభాల (బౌకోట్‌లు) చుట్టూ చుడతారు. స్తంభాలు ప్రధానంగా ఓక్

చెట్టు (సింధూర వృక్షం) యొక్క చెక్కతో పొడవు 4-7 మీటర్లు, వెడల్పు 12-25 సెం.మీ. వ్యాసం మరియు అటు చివర 7 సెం.మీ. వ్యాసంతో ఉంటాయి. చెక్కస్థంభం చివరి 3 మీటర్ల భాగం నీటిగర్భంలో చొప్పించబడతాయి. పీతలు వంటి మాంసాహారులు మస్సెల్స్‌లోకి రాకుండా స్థంభం దిగువన ఒక అడ్డంకిని ఉంచుతారు. బౌకోట్ సముద్రతీరానికి లంబంగా ఉంచబడుతుంది. ఈ పద్ధతిలో దట్టంగా కట్టల రూపంలో ఉన్న మస్సెల్స్‌కు ఆహారంగా ప్లవకాలు సరఫరా చేయడానికి పెద్ద అలల పరిధి ఎక్కువగా ఉండే ప్రాంతం అవసరం.

ఈ పద్ధతి నదీముఖ ప్రాంతాలకు, లోతులేని వాగులకు అనుకూలంగా ఉంటుంది. అరల మాదిరిగా చేసినప్పుడు వెదురు / సరుగుడు స్తంభాలను నిలువుగా మరియు అడ్డంగా 1 - 2 మీటర్ల దూరంలో ఉంచి నైలాన్/కాయిర్ తాడులతో కడతారు. క్షితిజ సమాంతర స్తంభాలు అధిక ఆటుపోట్ల వద్ద నీటి స్థాయి కంటే ఎక్కువగా ఉండాలి. వాటినుండి మస్సెల్ జీవులు వేలాడదీయబడతాయి.

## 2. స్టేక్ కల్చర్

థాయ్‌లాండ్ మరియు ఫిలిప్పీన్స్‌లో గ్రీన్ మస్సెల్స్‌ను వెదురు కర్రలపై (6 - 8 మీటర్ల పొడవు) పెంచుతారు. కర్రల మధ్యలో ఒక మీటరు దూరం ఉంచుతూ అర మీటరు లోతులో కర్రల్ని పాతిపెట్టి వరుసగా లేదా వృత్తాకారంలో ఉంచి పైభాగంలో ఒకదానినొకటి ఒక పందిరి ఆకారంలో కడతారు. నీటిలో మునిగిన వెదురు కొయ్యలపై మస్సెల్స్ (పెర్నా విరిడిస్) స్థిరపడతాయి. స్టార్ ఫిష్ మరియు పీతలు వంటి మాంసాహారులను జమా కాకుండా వెదురు స్తంభాలను తరచుగా పర్యవేక్షిస్తారు. వెదురు కొయ్యలను సహజంగా పీ. విరిడిస్ అండోత్పత్తి చేసే ప్రదేశాల్లో ఉంచుతారు. మస్సెల్స్ పెంపకం చేసిన 6 - 10 నెలల తర్వాత గాని లేదా అవి 56 సెం.మీ. పొడవుకు చేరుకున్న తర్వాత పంటకోత చేస్తారు. ఒక్కో కొయ్యలో 8-12 కిలోల మస్సెల్ ఉత్పత్తి వస్తుంది. వెదురు స్తంభాలను పైకి లాగి తెప్పలో ఎక్కించడం ద్వారా కోత జరుగుతుంది. ఈ వ్యవస్థ వల్ల ఇసుకలాంటి రేణువులు పేరుకుపోయి ఆ ప్రాంతం అంతా పీ. విరిడిస్ ఉత్పత్తి చెయ్యడానికి అనుకూలంగా తయారవుతుంది. ఫిలిప్పీన్స్‌లో జిగ్‌జాగ్ పద్ధతిలో లేదా రోప్ వెబ్ పద్ధతులు అవలంబిస్తారు. ప్రతి యూనిట్‌లో 5 మీటర్ల దూరంలో ఉన్న రెండు వెదురు స్తంభాలని భూమిలోకి దింపుతారు. రెండు పాలీప్రొఫైలిన్ తాళ్లను 2 మీటర్ల దూరంలో వెదురు స్తంభాలకు కట్టి, 10-12 మి.మీ. వ్యాసం కలిగిన 40 మీటర్ల తాడును జిగ్‌జాగ్ పద్ధతిలో ఒకదానికొకటి జతచేస్తారు. ప్రతి 40 సెంటీమీటర్ల వ్యవధిలో క్లిప్పులాంటి అమరికలు చేర్చడం ద్వారా తాళ్లు విడిపోకుండా నిర్మిస్తారు.

## 3.ఆన్-బాటమ్ కల్చర్

ఈ పద్ధతి నెదర్లాండ్స్, డెన్మార్క్ మరియు జర్మనీలలో విస్తృతంగా ఉపయోగించబడుతుంది. అండోత్పత్తి భారీగా జరిగి అభివృద్ధి మాత్రం సరిగ్గా జరగని చోటునుండి వేరే చోటుకు బదిలీ చెయ్యడం ఈ పద్ధతిలో ఉంటుంది. తక్కువ మోతాదులో చేసే ఈ పెంపకంలో పీ. విరిడిస్ యొక్క కొవ్వు శాతం అధికంగా పెరుగుతుంది. కల్చర్ చేసే వ్యవస్థలో దృఢమైన ఆధారం వుండి ఇసుక మరియు సిల్ట్ రేణువులు తక్కువగా కలిగి ఉండాలి. నెదర్లాండ్స్‌లో, వాడెన్జీ నుండి విత్తనాలు పోగుచేయబడతాయి. బలమైన అనుబంధ కండరము మరియు పెంకు బాగా పెరిగే అంతర్జ్వారీయా (Intertidal) క్షేత్రాలలో వీటిని పెంచుతారు. అదే సబ్‌టైడల్ ప్రాంతాల్లో పెంచినట్లయితే అధిక మాంసం కలిగి సన్నగా ఉండే పెంకులతో ప్రాసెసింగ్ పరిశ్రమకు అనువుగా ఉండే జీవులని

ఉత్పత్తి చేయవచ్చు. విత్తనాల సేకరణ, పంటకోత మరియు మార్కెటింగ్ వరకు మొత్తం ప్రక్రియ అత్యంత యాంత్రికంగా ఉంటుంది. వాడెన్జీ మరియు జీలాండ్ ప్రాంతాలు మైటిలస్ ఎడ్యులిస్ (డచ్ మస్సెల్) సాగుకి ముఖ్యమైనవి. పెంపకంలో రద్దీతనం కనిపిస్తే రైతులు సమానంగా విస్తరణ చేస్తారు. స్టార్ ఫిష్ సమస్య ఉన్నప్పుడు ఉప్పు చికిత్స లేదా స్టార్ ఫిష్ నెట్‌లను ఉపయోగించి తొలగించాలి. మైటిలస్ ఎడ్యులిస్ యొక్క ఫిల్టర్ ఫీడింగ్ ఆహార సేకరణ చర్య ద్వారా సిల్ట్ కణాలు మస్సెల్ యొక్క క్రిందిభాగపు పొరపై జమ అవుతుంది. ఇది మస్సెల్స్ పెరుగుదలను అడ్డుకుంటుంది. ఒక గొర్రు (చెయిన్ హారో) లాంటి పరికరంతో ఆ నేలభాగాన్ని సమం చేస్తారు. ఈ పద్ధతి ద్వారా ఉత్పత్తి ఒక చదరపు మీటరుకు 8 కేజీలు లేదా హెక్టారుకు 80 టన్నులు. మైటిలస్ ఎడ్యులిస్ (డచ్ మస్సెల్) పెంపకంలో ముఖ్యమైన భాగం 'రీవాటర్' ప్రక్రియ అవలంబించడం. ఇక్కడ మస్సెల్స్‌ను అమ్మబోయే ముందు బలహీనమైన, దెబ్బతిన్న మస్సెల్‌ను తొలగించే ప్రక్రియ కోసం వాటిని 10-14 రోజుల పాటు ప్రత్యేక విభాగాల్లో ఉంచుతారు.

### 4. లాంగ్ లైన్ పద్ధతి

బహిరంగ సముద్ర ప్రాంతాలలో జరిపే పీ. విరిడిస్ పెంపకంలో ఈ పద్ధతి చాలా విజయవంతమవుతోంది. నీటి ఉపరితలం దగ్గర ఒక తాడు అడ్డంగా ఉంచి ఉపరితలం నుండి 1-2 మీటర్ల దూరంలో బోయలతో నిలిచి ఉంటుంది. ఈ తాళ్లపై మస్సెల్స్‌ను 'డ్రాపర్స్' అని పిలిచే నిలువు తాళ్లపై 4 మీటర్ల పొడవు వరకు వేలాడదీసి పెంచుతారు. సహజంగా దొరికే పీ. విరిడిస్ విత్తనాలను సేకరించి తాడులపై ఒక పత్తి సంచిలా వేలాడదీస్తారు. దీని వెడల్పు సుమారు 17.5 సెం.మీ. దాకా ఉంటుంది. సేకరించబడిన తాడునుండి మస్సెల్స్ తీసి ఈ డ్రాపర్ లో చొప్పిస్తారు. బైసల్ పోగుల ఆధారంగా మస్సెల్స్ పెరిగి పెద్దవవుతాయి. పత్తి గుంట నెమ్మదిగా విచ్ఛిన్నమై పడిపోతుంది. డ్రాపర్లు కనీసం 0.5 మీటర్ల దూరంలో ఉంచబడి అడుగుభాగం నుండి కనీసం 4 మీటర్ల వ్యవధిలో ఉంటాయి. నీటి లోతు ఎక్కువగా ఉంటె పీ. విరిడిస్ పెరిగే తాడు యొక్క చివరిభాగానికి నీటి అడుగుభాగానికి మధ్య దూరం ఎక్కువగా ఉంటుంది. నీటి అడుగుభాగం చుక్కాని లాంటి బరువుని రెండువైపులా విస్తరించి ఉంటాయి. తాడులు గట్టిగా పెట్టికట్టడం వలన ఏమాత్రం ఊగడం లాంటి చర్యలకు తావు ఉండదు. ఆహార లభ్యతపై ఆధారపడి, ఒక మీటరుకు కల్చర్ చేయగల సాంద్రత దాదాపు 300 దాకా ఉండవచ్చు. ఇది సైట్‌ను బట్టి మారుతూ ఉంటుంది. లాంగ్‌లైన్‌లపై పెరుగుతోన్న మస్సెల్స్ ని ఇబ్బంది పెడుతూ సహజంగా పెరిగే చిన్నపాటి మస్సెల్స్ మరియు ఇతర ఫౌలింగ్ జీవులు కూడా ఈ లాంగ్ లైన్లపై పెరగవచ్చు. ఈ కారణం చేత చాలా మంది రైతులు వారి మస్సెల్స్ సాగును దూర ప్రదేశాలలో చేస్తూ ఉంటారు.

### 5. తెప్పలపై సాగు

తెప్పల పై సాగు చెయ్యడం లాంగ్ లైన్ పెంపకాన్ని పోలి ఉంటుంది. దీనిలో మస్సెల్స్‌ను డ్రాపర్లపై వేలాడేసి, ఈ డ్రాపర్లని పొడవైన తాళ్లకు బదులుగా తెప్ప నుండి నిలుపుతారు. అయితే తెప్పను సముద్రగర్భానికి లంగరు వేస్తారు. లాంగ్ లైన్ కల్చర్ పద్ధతిలో ఉండే మస్సెల్ పెరుగుదల నీటి అడుగున ఉండడం వల్ల సరిగ్గా కనిపించకపోవచ్చు. అంతేకాకుండా వృక్షప్లవకాలను ప్రతీ డ్రాపర్లో ఉన్న మస్సెల్ ఉపయోగించుకోవాలి కనుక వాటి మధ్య దూరం ఎక్కువగా ఉంచాలి. ప్లవకాల సాంద్రత భారీగా ఉన్న ప్రదేశంలో రాఫ్ట్ కల్చర్ ఉత్తమ ఫలితాలను ఇస్తుంది. ఇందులో పంటకోత కొంత సులువు కాబట్టి చిన్నపాటి పెంపకం వ్యవస్థలకు ఇది సరిపోతుంది. ఈ పద్ధతిని స్పెయిన్‌లోని గెలీసియన్ వాగులో (ఈ పద్ధతికి మూల ప్రదేశం), దక్షిణాఫ్రికాలోని

సల్దానాలో ఉపయోగించారు. న్యూజిలాండ్ పరిశ్రమలు లాంగ్ లైన్‌లకు పెద్ద పీట వేశాయి. మస్సెల్ విత్తనాలు (మైటిలస్ గొల్లో(ప్రోవిన్సియాలిస్) స్పెయిన్ యొక్క గలీసియా తీర జలాల్లో అంతర్-జ్వారీయ క్షేత్రాలలో విపరీతంగా లభ్యమవుతుంది. 3 - 4 మీటర్ల టైడల్ పరిమితితో సమృద్ధిగా ఉండే పోషకాలు కలిగిన కారణం చేత ఇక్కడ మస్సెల్ కల్చర్ వాతావరణం అనువైనది. తెప్పలను కలప, కాంక్రీట్, స్టీల్, స్టైరోఫోమ్ లేదా ఫైబర్ గ్లాస్ లాంటి ఏ పదార్ధంతో అయినా నిర్మించవచ్చు. స్టీల్ బ్లేడ్‌ల వంటి పారతో రాళ్లను గీరడం ద్వారం వీటి విత్తనాలను సేకరిస్తారు. తెప్పల నుండి నిలువుగా తాడులను వేలాడదీసి, పేరుకున్న విత్తనాలను సేకరించవచ్చు. కల్చర్ సైట్ యొక్క లోతు బట్టి మస్సెల్ తాడుల పొడవు 6-9 మీటర్ల వరకు ఉంటుంది. ఒక మీటరు తాడుకు దాదాపు 10 కిలోల మస్సెల్ ఉత్పత్తి అవుతుంది. 6-9 మీటర్ల పొడవు కలిగిన 600 నుండి 1000 తాడులు కలిపి నిర్మించిన ఒక తెప్పలో మస్సెల్ పెంపకం చేసినప్పుడు సంవత్సరానికి 30000 నుండి 90000 కిలోల మస్సెల్‌ను దిగుబడి చేయవచ్చు.

### 6. ర్యాక్ కల్చర్

భారతదేశం మరియు ఫిలిప్పీన్స్‌లో పీ. విరిడిస్ పెంపకానికి ఉపయోగించే తాడు పద్ధతిలో ఇది చాలా సులభమైనది. ఇందులో మద్దతు చేకూర్చే స్తంభాల మధ్య తాళ్లను నిలువుగా ఉంచుతారు. లోతు ఎక్కువగా వుంటే అడ్డంగా ఉంచబడతాయి. వీటి నిర్మాణం శ్రమతో కూడుకున్నదే అయినా సాగును సులభంగా చేయగలగడం, దానికోసం వాడే పదార్థాల లభ్యత చాలా అనుకూలంగా ఉంటాయి. బ్యాక్ వాటర్స్‌లో ర్యాక్ కల్చర్ ద్వారా పీ. విరిడిస్ పెంపకంలో CMFRI సాధించిన విజయాన్ని అనుసరించి 1997 నుండి మలబార్ ప్రాంతంలో పీ. విరిడిస్ కల్చర్ వేగంగా ప్రాచుర్యం పొందింది. పీ. విరిడిస్ పెంపకం కోసం ఉపయోగించే సాధారణ పద్ధతులను పీ. విరిడిస్ కల్చర్‌ను చేద్దాం అనుకున్న చురుకైన రైతులకు అందించడం జరిగింది. వారు కూడా దీనిని అనుసరించి లబ్ది పొందారు. కాసరగోడ్ నుండి పొన్నాని వరకు పీ. విరిడిస్ పెంపకం కోసం శిక్షణ కావాలి అంటూ పారిశ్రామికవేత్తల నుండి డిమాండ్లు వచ్చాయి. కేరళలోని బ్యాక్ వాటర్స్‌లో పీ. విరిడిస్ సాగు మొదట కాసర్‌గోడ్ జిల్లా హొసదుర్గ్ తాలూకాలోని పడన్న మరియు చెరువత్తూరు పంచాయతీలలో ప్రారంభమైంది. తర్వాత కాలికట్ జిల్లాలోని ఎలత్తూరు, మలప్పురం జిల్లాలోని వల్లికున్ను, పొన్నానిలకు ఈ సాంకేతికతను తీసుకెళ్లారు. 2008లో మొత్తం ఉత్పత్తి 16,500 టన్నులుగా నమోదు చేయబడింది. విత్తన లభ్యతకు సంబంధించి కొన్ని పరిమితులు ఉన్నాయి. పీ. విరిడిస్ సాగు అనేది భారతదేశంలో ఒకటిన్నర దశాబ్దం వరకు అనుసరిస్తూ వస్తున్న పాత వ్యవసాయ పద్ధతి. ఇది చాలా తక్కువ పెట్టుబడితో మంచి రాబడి ఉన్న చర్య. సరిగ్గా ప్రచారం చేస్తే, తీరప్రాంతాలలో మహిళా సాధికారత కోసం పీ. విరిడిస్ పెంపకాన్ని ఒక సాధనంగా ఉపయోగించవచ్చు మరియు ఆ ప్రాంతంలో ఆరోగ్యకరమైన సామాజిక-ఆర్థిక అభివృద్ధిని కూడా ప్రేరేపించవచ్చు. మెరుగైన పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీలు ఆకర్షణీయమైన విలువతో కూడుకున్న ఉత్పత్తులను అభివృద్ధి చేయగలవు. మార్కెట్ లో మస్సెల్స్‌కు చాలా మంచి ఎగుమతి ధరలు అందుబాటులో ఉన్నందున వ్యవసాయ పద్ధతిని అనువైన ప్రాంతాలకు విస్తరించే అవకాశం ఎంతగానో ఉంది.



**ర్యాక్ ద్వారా పీ. విరిడిస్ (ఆకుపచ్చ చిప్పల) పెంపకం**

## విత్తన సేకరణ మరియు పగ్గాలపై అంకురాలు

విత్తన సేకరణకు ఎంచుకున్న ప్రదేశం కాలుష్య కారకాలు లేకుండా ఉండాలి. నీట మునిగిన (సబ్ టైడల్) ప్రాంతాల నుంచి సేకరించిన విత్తనాలు ఆరోగ్యకరంగా ఉంటాయి. ఇతర జీవులను మరియు కలుపు మొక్కలను తొలగించిన తరువాత, విత్తనాలను సముద్రపు నీటిలో బాగా కడుగుతారు. ఒక మీటర్ పొడవు తాడుపై విత్తడానికి 500-750 గ్రాముల విత్తనం అవసరం. విత్తనం యొక్క ఆదర్శ పరిమాణం 15-25 మి.మీ. మరియు 1-2 గ్రాముల బరువు. తాడు యొక్క పొడవు తెప్ప/ర్యాక్ స్థానంలో ఉన్న లోతును పరిగణనలోకి తీసుకోవడం ద్వారా నిర్ణయించబడుతుంది. ర్యాక్‌పై విత్తన తాళ్లను వేలాడదీసినప్పుడు తక్కువ ఆటుపోట్ల సమయంలో తాడు యొక్క పైభాగంలో విత్తన భాగం బహిర్గతం కాకుండా కట్టాలి.



**సరైన పరిమాణం సంతరించుకోవడం కోసం విత్తనాలని పగ్గాలపై పేర్చడం**

12-14 మిల్లీమీటర్ల నైలాన్ తాడు లేదా 15-20 మిల్లీమీటర్ల కొబ్బరి తాడును విత్తడానికి ఉపయోగించవచ్చు. తాడు చుట్టూ ఉన్న విత్తనాలను కప్పడానికి పాత పత్తి వల, దోమ తెర లేదా చవకైన కాటన్ వస్త్రాన్ని ఉపయోగిస్తారు. అవసరమైన వెడల్పు మరియు పొడవు గల పత్తి వలలను నేలపై ఉంచి అవసరమైన పరిమాణంలో విత్తనాన్ని వలపై ఒక చివర నుండి మరొక చివర వరకు విస్తరిస్తారు. తాడు చుట్టూ గింజలు ఒకే విధంగా వ్యాపించే విధంగా గట్టిగా కుట్టి వలపైభాగాన ఈ తాడును ఉంచుతారు. ఒక 2 - 3 రోజుల సమయానికి విత్తనాలు బైసస్ దారాన్ని స్రవించి తాడుతో అతుక్కుంటాయి.

మస్సెల్స్ జారిపోకుండా ఉండటానికి, 25 సెంటీమీటర్ల దూరంలో విత్తన తాడుపై ముడులు వేయబడతాయి. విరిచిన వెదురు పగ్గాలను కూడా తాడులో క్రమ వ్యవధిలో (12-14 మి.మీ.) ఉంచడం వల్ల కూడా పీ. విరిడిస్ జీవులు జారిపోకుండా కాపాడుతుంది.

### గ్రో అవుట్-దశ

పగ్గాలకు అతుక్కున్న అంకురాలు నీటిలో వేగంగా వృద్ధి చెందుతాయి. విత్తనం ఏకరీతిగా జతచేయబడకపోతే, రద్దీగా ఉండే భాగంలో జీవులు ఎల్లప్పుడూ జారిపోతున్నట్లు కనిపిస్తుంది. జారిపోకుండా ఉండటానికి, తాడును కాలానుగుణంగా పరీక్షించడం మరియు సన్నబరచటం అవసరం. పగ్గాలు కూడా క్రిందిభాగానికి ఒరిగిపోకుండా ఆటుపోట్ల సమయంలో విత్తన భాగం ఎక్కువ కాలం బయటకి కనిపించకుండా నీటిలో ఎల్లప్పుడు ఉండే విధంగా వేలాడదీయాలి. వృక్షప్లవకాల యొక్క సమృద్ధి కారణంగా తాడు యొక్క పైభాగంలో పీ. విరిడిస్ వేగంగా వృద్ధి చెందుతుంది. మంచి ఎదుగుదల కొరకు తాళ్ళను 25 సెం.మీ.ల దూరంలో ఉంచాలి.

ఓపెన్ సీ-ఫార్మింగ్‌లో, పీ. విరిడిస్ యొక్క పెరుగుదల చాలా వేగంగా ఉంటుంది. అవి 56 నెలల్లో 80 - 110 మి.మీ. పొడవు చొప్పున నెలకు 13.5 మి.మీ. సగటు పెరుగుదల మరియు 35-45 గ్రాముల సగటు బరువు తో పెరుగుతాయి. ఈ పెరుగుదల వివిధ ప్రదేశాలలో చేస్తున్న సాగులో గమనించారు. నదీముఖ ప్రాంతాల్లో మస్సెల్స్ 75-90 మి.మీ. సగటు బరువు 35-40 గ్రాముల బరువుతో ఒక తాడుకు 10-12 కేజీల సగటు ఉత్పత్తి చేయబడ్డాయి.

### నిర్వహణ

తెప్ప/చట్రంలో పెంపకం చేస్తున్నపుడు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలి. పీ. విరిడిస్ నష్టాన్ని నివారించడానికి,పెరుగుదలకై తగినంత స్థలాన్ని అందించడానికి అవసరమైతే తాడును సన్నబరచాలి. మెరుగైన ఎదుగుదల కోసం బార్నాకిల్స్, ట్యూబిక్యులస్ పాలీకీట్స్ మరియు అసిడియన్స్ వంటి ఫౌలింగ్ జీవులను కాలానుగుణంగా తొలగించాలి.

### వ్యాధులు మరియు విషకారకాలు

రెడ్ టైడ్ (మలయాళంలో పోలా వెల్లం అంటారు) సమయంలో మస్సెల్స్ ను ఆహారంగా వినియోగించడం హానికరం. ఇది ప్రధానంగా డైనోఫ్లాజిల్లేట్స్, డయాటమ్ లేదా సైనోబాక్టీరియా యొక్క మితిమీరిన వృద్ధి కారణంగా పంటకోత చేయబడుతున్న ఆకుపచ్చ చిప్పలు సంభవిస్తుంది. అవి శక్తివంతమైన విషపదార్థాలను ఉత్పత్తి చేస్తాయి. ఇవి మానవులకు ఆహార గొలుసు ద్వారా తమ మార్గాన్ని ఏర్పరుచుకుని రకరకాల జీర్ణాశయ మరియు నాడీ సంబంధిత వ్యాధులకు కారణమవుతాయి. అవి:




**గుల్లల సేకరణ**

పక్షవాతం, డయేరియా, మతిమరుపు, న్యూరోటాక్సిన్ సంబంధిత వ్యాధులు. కొత్తగా గుర్తించబడిన మరొక టాక్సిన్ యెస్సోటాక్సిన్, ఇది నాడీ వ్యవస్థను దుష్ప్రభావానికి గురిచేస్తుంది.

## పంటకోత, ఉత్పత్తి అభివృద్ధి మరియు మార్కెటింగ్

మొలకెత్తడానికి, రుతుపవనాల ప్రారంభానికి ముందు మస్సెల్స్ జీవులు మార్కెట్ చేయదగిన పరిమాణం మరియు గరిష్ఠమైనగా కండిషన్ సూచీని చేరుకుంటాయి. అప్పుడు వీటి పంటకోత జరుగుతుంది. సాధారణంగా పంట కాలం ఏప్రిల్ నుండి జూన్ వరకు ఉంటుంది.

పీ. విరిడిస్ తాడులను సేకరించి, పంటకోతకోసం ఒడ్డుకు తీసుకువస్తారు. చీలికలను, వ్యర్థ పదార్థాలను తొలగించడానికి జెట్ వాష్ ఉపయోగించి పూర్తిగా కడుగుతారు. తాడుల నుండి వేరు చేయబడిన మస్సెల్స్ 24 గంటల పాటు రిసర్క్యులేటింగ్ నీటి ప్రవాహంలో ఉంచబడతాయి. తాజా సముద్రపు నీటిలో మళ్లీ ఒకసారి కడుగుతారు. పీ. విరిడిస్ మాంసంలో బ్యాక్టీరియాని 90% వరకు తగ్గించడంలో ఈ డెప్యూరేషన్ పద్ధతి ప్రభావవంతంగా పనిచేస్తుంది.

డెప్యూరేటెడ్ మస్సెల్స్ ముఖ్యంగా స్థానిక మార్కెట్లో  పెంకుకలిగి సజీవంగా విక్రయిస్తారు. ప్రాసెసింగ్ యూనిట్లలో ప్రస్తుతం తక్కువ పరిమాణంలో మాత్రమే కల్చర్డ్ మస్సెల్‌ను ఉపయోగిస్తున్నారు. కాబట్టి దేశీయ మార్కెట్‌ను పూర్తిగా ఉపయోగించుకునేందుకు కొత్త వ్యూహాలను రూపొందించాలి.

డెప్యూరేటెడ్ పీ. విరిడిస్ నుండి మాంసాన్ని తాజా స్థితిలో లేదా ఉడకబెట్టి లేదా ఆవిరి చేసిన తర్వాత బయటికి తీయవచ్చు. 5 నిమిషాల పాటు 5% ఉప్పు ద్రావణంలో తేట చేసిన తరువాత పీ. విరిడిస్ మాంసం యొక్క తదుపరి ప్రాసెసింగ్ మొదలవుతుంది.

## డెప్యూరేషన్ (శుద్ధీకరణ)

పీ. విరిడిస్ మాంసాన్ని ఆహారంగా తీసుకోవడంలో కల్మషాలను నివారించడానికి, పీ. విరిడిస్ నాణ్యతను పెంచడానికి, డీప్యూరేషన్ అవసరం. తినే ప్రక్రియలో, మస్సెల్స్ హానికరమైన సూక్ష్మజీవులతో సహా వివిధ హానికారక జీవ పదార్థాలను కూడబెట్టుకుంటాయి. పంటమొత్తం మార్కెట్‌కు చేరే ముందు, ఈ పదార్థాలను వాటి శరీరం నుండి తీసివేయాలి. అటువంటి శుద్ధీకరణ ప్రక్రియను డిప్యూరేషన్ లేదా నిర్మలీకరణం అంటారు.

ఫిల్టర్ చేయబడిన సముద్రపు నీటి ప్రవాహంలో 24 గంటల పాటు ట్యాంకుల్లో మస్సెల్స్ శుభ్రపరచబడుతూ ఉంటాయి. సముద్రపు నీటిని దాదాపు 10-20% దాకా భర్తీ చేయబడుతుంది. 12 గంటలు దాటాకా ట్యాంక్‌లోని పేరుకుపోయిన మలాన్ని తొలగించడానికి నీటిని మొత్తం వదిలేస్తారు. ట్యాంకులలో మళ్లీ ఫిల్టర్ చేసిన సముద్రపు నీటిని నింపి మరో 12 గంటల పాటు మస్సెల్స్‌ను అందులో ఉంచుతారు. జెట్ సహాయంతో ఫ్లష్ చేశాక, మస్సెల్స్‌ను 3 ppm ఉన్నటువంటి క్లోరినేటెడ్ సముద్రపు నీటిలో సుమారు ఒక గంట పాటు ఉంచి, మార్కెటింగ్ చేయడానికి ముందు ఫిల్టర్ చేసిన సముద్రపు నీటిలో మరోసారి కడుగుతారు.

## ఉత్పత్తులు మరియు ఎగుమతి

పీ. విరిడిస్ మాంసం నుండి వివిధ రకాల ఉత్పత్తులు భారతదేశంలో అభివృద్ధి చేయబడ్డాయి. ఈ ఉత్పత్తులు CMFRI, కొచ్చి యొక్క R & D కార్యకలాపాల ద్వారా అభివృద్ధి చేయబడ్డాయి. రిటైల్ మార్కెట్లో, కొన్ని పీ. విరిడిస్ ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న తాజా ఉత్పత్తిలో వేయించిన పీ. విరిడిస్ మాంసాన్ని పోషకాహారంతో బలీకృతం చేసి వాక్యూమ్ ప్యాక్ చేస్తారు. ఆర్థికంగా మరింత వెసులుబాటుకి మస్సెల్స్ యొక్క విలువ జోడించిన మిశ్రిత ఆహార ఉత్పత్తులను భారతదేశంలోని సీఫుడ్ ఎగుమతి సంస్థలు తయారు చేసి విక్రయిస్తాయి. ఈ వస్తువుల ఎగుమతి కూడా క్రమేపి పెరుగుతుండడం గమనించదగ్గ విషయం.

### 100 గ్రాముల శుద్ధీకరించిన పీ. విరిడిస్ మాంసం యొక్క పోషక విలువ

| పోషకాలు | పరిమాణం | మగ జీవి యొక్క రోజువారీ ఆవశ్యకత (శాతంలో %) | ఆడ జీవి యొక్క రోజువారీ ఆవశ్యకత (శాతంలో %) |
|---|---|---|---|
| శక్తి | 172 Kcal | 2.9 | 3.8 |
| ప్రోటీన్ | 23.8g | 19 | 24 |
| కొవ్వు | 4.48g | 2.2 | 2.9 |
| ఒమేగా 3 ఫాటీ ఆమ్లాలు<br>కొలెస్ట్రాల్ | 782 mg<br>27 mg | - | - |
| కాల్షియమ్ (Ca) | 56 mg | 7 | 7 |

| | | | |
|---|---|---|---|
| అయోడిన్ (I) | 0.065 mg | 43 | 43 |
| ఐరన్ (Fe) | 7mg | 70 | 47 |
| ఫాస్ఫరస్ (P) | 285 mg | 29 | 29 |
| పొటాషియం (K) | 270 mg | 11 | 11 |
| సెలీనియం (Se) | 0.038 mg | 19 | 19 |
| సోడియం (Na) | 410 mg | 13 | 13 |
| జింక్ (Zn) | 0,95mg | 6 | 8 |
| విటమిన్ A (రెటినోల్) | 0.05 mg | 5 | 5 |
| విటమిన్ E (టోకోఫెరోల్) | 1.9mg | 19 | 19 |
| విటమిన్ B1 (థయామిన్) | 0.009mg | .6 | 0.6 |
| విటమిన్ B2 (రైబోఫ్లావిన్) | 0.28 mg | 16 | 21 |
| విటమిన్ B6 (పీరిడాక్సిన్) | 0.19 mg | 9.5 | 12 |
| విటమిన్ B12 (కోబాలమిన్) | 0.009 mg | 0,5 | 0.5 |
| నియాసిన్ | 1.4mg | 7 | 9.3 |
| పాంటోథెనాట్ | < 1 mg | <20 | 20 |
| విటమిన్ C (ఆస్కార్బిక్ ఆసిడ్) | 4.4 mg | 7 | 7 |

ఒమేగా 3 మరియు ఒమేగా 6 ఫాటీ ఆమ్లాల నిష్పత్తి – 13:5

మూలం: యునైటెడ్ స్టేట్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ హ్యాండ్‌బుక్స్

“కంపోజిషన్ ఆఫ్ ఫుడ్స్” సంఖ్యలు: 8.15,1987 & 8.13,1989

## విదేశీ మార్కెట్లు

పీ. విరిడిస్ ముస్సెల్స్‌ను ఘనీభవించిన లేదా ఎండిన స్థితిలో వివిధ దేశాలకు ఎగుమతి చేస్తారు. గిరాకీ ఉన్నటువంటి గల్ఫ్ దేశాలకు కూడా వాటిని శీతల స్థితిలో విమానంలో తరలిస్తారు. ప్రపంచ మార్కెట్లలో ముఖ్యంగా UAE, చైనా, మాలి, సింగపూర్, శ్రీలంక, ఆస్ట్రేలియా, గ్రీస్, జపాన్, లెబనన్, మెక్సికో, న్యూజిలాండ్ మరియు రిపబ్లిక్ కొరియాలో మస్సెల్స్‌కు గిరాకీ పెరగడం వలన వీటి ఉత్పత్తుల ఎగుమతులు కూడా పెరుగుతున్న ధోరణిని చూపిస్తుంది.

## నాణ్యత ప్రమాణాలు

పీ. విరిడిస్ ముస్సెల్ కోసం అనుసరించే నాణ్యతా ప్రమాణాలలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (BIS), హజార్డ్ అనాలిసిస్ క్రిటికల్ కంట్రోల్ పాయింట్ (HACCP), ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ స్టాండర్డ్స్ (ISO 9002) మరియు యూరోపియన్ ఎకనామిక్ కమ్యూనిటీ నిబంధనలు పాటిస్తారు.

ప్రపంచీకరణతో, సముద్ర ఆహార వ్యాపారంలో మరింత నియంత్రణ, పర్యావరణపరంగా స్థిరమైన పద్ధతులకు సంబంధించిన సమస్యలను పరిగణనలోకి తీసుకుంటున్నారు. భవిష్యత్తులో సముద్ర ఆహార భద్రత ఎక్కువ ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది. అన్ని సముద్ర ఆహార ఉత్పత్తులకు ఎకో-లేబిలింగ్ మరియు HACCP సర్టిఫికేషన్ తప్పనిసరి చేయబడుతుంది. బ్యాక్టీరియా, భారీ లోహాలు, యాంటీబయాటిక్స్, పురుగుమందులు, HAB (హానికరమైన ఆల్గల్ బ్లూమ్) విడుదలచేసే విషపూరిత పదార్థాలు తరచుగా పర్యవేక్షించబడే కాలుష్య కారకాలలో ఉన్నాయి.

### మైక్రోబయోలాజికల్ ప్రమాణాలు (EEC మార్గదర్శకాల ప్రకారం)

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| **జంతు ఉత్పత్తి సజీవ బైవాల్వ్ మొలస్క్ (Directive 91/492/EEC)** | | | | | | |
| బాక్టీరియా జాతి<br>సాల్మొనెల్లా | పరిమితి | *n | *c | *m | *M | ఉత్పత్తి ప్రాంతపు వివరాలు |
| మలంలో లభించే కోలి బాక్టీరియా | 25 g లో లేకపోవడం | | | | | |
| | < 300/100 g | | | | | ఉత్పత్తి ప్రాంతం A |
| | < 6000/100 g | | | | | ఉత్పత్తి ప్రాంతం B |
| | < 60000/100 g | | | | | ఉత్పత్తి ప్రాంతం C |
| E. కోలి | < 230/100 g | | | | | ఉత్పత్తి ప్రాంతం A |
| | < 4600/100 g | | | | | ఉత్పత్తి ప్రాంతం B |
| **జంతు ఉత్పత్తి ఉడికించిన క్రస్టేషియస్ మరియు మొల్లస్క్ షెల్ ఫిష్ (Decision-93/51/EEC)** | | | | | | |
| సాల్మొనెల్లా | 25 g లో లేకపోవడం | 5 | 0 | | | |
| S.ఆరియస్ | | 5 | 2 | 100 cfu/g | 1000 cfu/g | |
| ఏదైనా సూక్ష్మక్రిమి | మానవ ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే | | | | | |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | పరిమాణం | | | | | |
| ఉష్ణోగ్రతని తట్టుకునే కోలీఫార్మ్ జీవులు | - | 5 | 2 | 10 cfu/g | 100 cfu/g | |
| ఇ. కోలి | - | | 5 | 1 | 10 cfu/g | 100 cfu/g |
| మీసోఫిలిక్ ఏరోబిక్ బాక్టీరియా | - | 5 | 2 | $10^4$ cfu/g | $10^5$ cfu/g | పూర్తి పరిమాణం |
| E. కోలి పెంకున్నది/ పెంకులేనిది | - | | 5 | 2 | $5x10^4$ cfu/g | $5x10^5$ cfu/100g |
| మీసోఫిలిక్ ఏరోబిక్ బాక్టీరియా | - | 5 | 2 | $10^5$ cfu/g | $10^6$ cfu/g | పీత మాంసం |

* n = నమూనాను కలిగి ఉన్న యూనిట్ల సంఖ్య

* m = అన్ని ఫలితాలు సంతృప్తికరంగా పరిగణించబడే పరిమితిలో

* M = ఆమోదయోగ్యత పరిమితిబీ దీనికి మించి ఫలితాలు సంతృప్తికరంగా పరిగణించబడవు

* c = m మరియు M మధ్య బ్యాక్టీరియా గణనలను ఇచ్చే నమూనా యూనిట్ల సంఖ్య

ఉత్పత్తి ప్రాంతం A: బైవాల్వ్ మొలస్క్‌లను మానవ వినియోగం కోసం సేకరించవచ్చు

ఉత్పత్తి ప్రాంతం B: బైవాల్వ్ మొలస్క్‌లను సేకరించవచ్చు కానీ శుద్ధీకరణ కేంద్రంలో చికిత్స, రిలే చేసిన తర్వాత మాత్రమే మానవ వినియోగం కోసం మార్కెట్లో ఉంచుతారు

ఉత్పత్తి ప్రాంతం C: బైవాల్వ్ మొలస్క్‌లను సేకరించవచ్చు కానీ చాలా కాలం పాటు (కనీసం రెండు నెలలు) రిలే చేసిన తర్వాత మాత్రమే మార్కెట్లో ఉంచాలి. శుద్ధీకరణతో చేసినవాటితో జతచేయాలా వద్దా, లేదా అధికంగా శుద్ధీకారణం చేయాలా అనేది డైరెక్టివ్ 91/492 యొక్క ఆర్టికల్ 12లో అందించిన విధానం ప్రకారం నిర్ణయించాల్సినది.

### పీ. విరిడిస్ పెంపకం యొక్క ప్రస్తుత స్థితిగతులు

భారతదేశంలో పీ. విరిడిస్ పెంపకం మస్సెల్ ఉత్పత్తి పెరుగుతున్న ధోరణిని కనబరుస్తోంది. ఇప్పుడు NATP కార్యక్రమం క్రింద మస్సెల్ సాగు భారతదేశంలోని చాలా సముద్ర రాష్ట్రాలలో ప్రజాదరణ పొందింది. భారత దేశంలో మస్సెల్ పెంపకం మొదట కేరళలో, ముఖ్యంగా కన్నూర్ జిల్లాలోని ధర్మడమ్, కాసర్గోడ్ జిల్లాలోని హెూస్దుర్గ్ తాలూకాలోని పడన్న మరియు చెరువుటూరులలో ప్రారంభమైంది.

కేరళ రాష్ట్రంలో మస్సెల్ సాగుకి స్థాపించిన ప్రదేశాల వలన మస్సెల్ ఉత్పత్తిలో పెరుగుదల వృద్ధి చెందుతోంది. కేరళలో జరుగుతున్న మస్సెల్ ఉత్పత్తిలో ముఖ్యమైన అంశం మహిళల భాగస్వామ్యంగా చెప్పవచ్చు (మహిళా స్వయం సహాయక బృందాలుగా చేసే సాగు).

### నియంత్రిత విత్తన ఉత్పత్తి

నియంత్రించిన వాతావరణంలో ట్యాంకులను అమర్చి సంతానోత్పత్తిని చేయడం ద్వారా హేచరీలో మస్సెల్ విత్తనాలను ఉత్పత్తి చేయవచ్చు. భారతదేశంలో, CMFRI మస్సెల్ విత్తన ఉత్పత్తి కోసం హేచరీ సాంకేతికతను అభివృద్ధి చేసింది. కానీ హేచరీ ద్వారా మస్సెల్ విత్తనాల ఉత్పత్తి ఇంకా వాణిజ్యపరంగా మొదలుపెట్టలేదు.

### మస్సెల్ సాగులో CMFRI పాత్ర

ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీల సహకారంతో వివిధ వర్గాల శిక్షణార్థులకు, ఇన్-సర్వీస్ సిబ్బందికి, ప్రైవేట్ వ్యవస్థాపకులకు, NGO లు మరియు ముఖ్యంగా మహిళలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. నదీముఖ ప్రాంతాలు మరియు ఓపెన్ సీ వంటి అన్ని అనువైన ప్రాంతాలలో సాగు చేసే ప్రదర్శనల ఏర్పాట్లు చేయబడ్డాయి. నిధుల సంస్థలకు, ఇతర రాష్ట్ర ప్రభుత్వ సంస్థలకు మరియు పంచాయతీలలో అవగాహన కల్పించడం వల్ల వివిధ అభివృద్ధి పథకాల క్రింద నిధుల విడుదల జరిగి అన్ని సముద్ర రాష్ట్రాలలో, ముఖ్యంగా కేరళలో మస్సెల్ సాగు యొక్క వాణిజ్యీకరణ చేయబడింది.

భారత ప్రభుత్వపు వ్యవసాయ మంత్రిత్వ శాఖ మన రైతుల్లో ఒకరయిన శ్రీ. జి.ఎస్. గుల్ మొహమ్మద్ గారిని 2002 సంవత్సరానికి ఉత్తమ ముస్సెల్ రైతుగా "కర్షక శిరోమణి" జాతీయ అవార్డుతో సత్కరించింది. మత్స్య రంగానికి చెందిన కేరళ రైతు శ్రీ. గుల్ మొహమ్మద్ 1996 నుండి సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (CMFRI) అభివృద్ధి చేసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నదీముఖద్వారాలలో ముస్సెల్ సాగును ప్రారంభించారు.

**ఒక నమూనా పీ. విరిడిస్ మస్సెల్ వ్యవస్థ యొక్క ఆర్థిక వివరాలు**

నదీముఖద్వార ప్రాంతంలో రాక్ అండ్ రెన్ పద్ధతి

మస్సెల్ సాగు ప్రాంతం 5 మీ. X 5 మీ.

అంకురాలు ఏర్పరచే తాళ్ల సంఖ్య 100

| **1. స్థిర వ్యయం (ముడిసరుకుల వ్యయం)** | | | |
|---|---|---|---|
| **సరుకు** | **సంఖ్య** | **రేటు** | **మొత్తం ఖర్చు** |
| వెదురు స్తంభాలు (16 స్తంభాలు + 14 అడ్డంగా స్తంభాలు) | 19 | 150 | 2850 |
| పగ్గం/తాడు (పొలం నిర్మాణం) 3 మి.మీ. | 2 kg | 150 | 300 |
| పగ్గం/తాడు (సీడింగ్) 12 మి.మీ. | 13 kg | 150 | 1950 |
| మొత్తం | | | **5100** |
| **II. రోజువారీ ఖర్చులు** | | | |
| కాటన్ వల పదార్థాలు | 25 మీ. | 20 | 500 |
| మస్సెల్ విత్తనాల ధర (20-25 మి.మీ. పరిమాణం) | 150 Kg | 25 | 3750 |
| కుట్టు కూలి ఖర్చు | 100 | 10 | 1000 |
| పడవ అద్దె ఖర్చు | 2 ట్రిప్పులు | 250 | 500 |
| కార్మిక ఖర్చులు (పొలం నిర్మాణం, విత్తనాలు & పంటకోత) | 8 | 500 | 4000 |
| విత్తనాలు నాటడం కోసం PVC పైపు | 1 మీటరు | 120 | 120 |
| ఇతర ఖర్చులు | 500 | 500 | |
| మార్కెటింగ్ ఖర్చు (పెంకు కలిగి ఉన్నప్పుడు) | రూ. 1/Kg | 1000 | 1000 |
| మొత్తం | | | **11370** |

| | | | |
|---|---|---|---|
| **I. స్థిర వ్యయం (ముడిసరుకుల ఖర్చు)** | | | |
| **III. లేబర్ ఖర్చులు** | | | |
| పెంకునుండి మాంసం వెలికి తీయుటకు ఖర్చు | 250 Kq | 10 | 2500 |
| ఇంధన ఖర్చు | | 500 | 500 |
| మార్కెటింగ్ | రూ. 5 /kq | 250 | 1250 |
| మొత్తం | | | **4250** |
| **మొత్తం ఆర్థిక వ్యయం**<br><br>పెంకుతో సహా (I+II)=5100+11370= రూ. 16470<br><br>వెలికితీసిన మాంసం (I + I*+ III)=5100+11370+4250= రూ.20720<br><br>* మార్కెటింగ్ ఖర్చు కాకుండా | | | |
| **మొత్తం ఉత్పత్తి** | | | |
| పెంకు సహితంగా ఒక తాడుకి 100 Kg చొప్పున | 100 | 1000 Kg | |
| వేడిని ఉపయోగించి వెలికి తీసిన మాంసం | 25 % | | 250 Kg |
| **స్థూల ఆదాయం** | | | |
| పెంకు సహితంగా | 1000 | 75 | 75000 |
| వేడిని ఉపయోగించి వెలికి తీసిన మాంసం | 250 | 250 | 62500 |
| **నికర లాభం**<br><br>పెంకు సహితంగా = రూ. 31225<br><br>వెలికి తీసిన మాంసం = రూ. 26325 | | | |

# చెన్నై మరియు పుదుచ్చేరిలో బైవాల్వ్ వంటకాలు అందించే హోటళ్ల సర్వే

మానస్ హెచ్. ఎమ్., జో కే. కిజాకుడన్, లక్ష్మిలత పి., రవి కె. అవధానుల, ముక్తా ఎమ్., ప్రళయ రంజన్ బెహెరా, గౌరీ శంకర్ రావు కె., ప్రసాద్ బాబు వై.

| క్రమసంఖ్య | కారణాలు | సంఖ్య |
|---|---|---|
| 1 | ఒకే రకమైన మెన్యు | 45 |
| 2 | కస్టమర్లు లేకపోవడం | 23 |
| 3 | స్వచ్ఛమైన శాఖాహారులు ఉండడం | 01 |
| 4 | మునుపటిచేదు అనుభవాలు | 02 |

చిప్పలు/గుల్లలు యొక్క పరిమిత సరఫరాకు కారణాలు




కాసురినాబే మరియు వీ జీ పీ అనే రెండు రిసార్ట్లు ఆహారపు గుల్లలు మరియు చిప్పల యొక్క వినియోగాన్ని ముందుగా అభ్యర్థించిన మేరకు సంవత్సరానికి ఒకటి లేదా రెండు సార్లు మాత్రమే పరిమితం చేస్తున్నాయని కూడా గమనించబడింది. వినియోగదారునికి వీటిగురించి ముందస్తు జ్ఞానం లేనికారణంగా తరచుగా తెలిసినవాటికే ప్రాముఖ్యతని ఇస్తూఉంటారు. రిసార్ట్ల సంప్రదింపు వివరాలు అనుబంధం-1 లో ఇవ్వబడ్డాయి.

దీని తర్వాత చెన్నై మరియు పుదుచ్చేరి ప్రదేశాలు రెండింటిలోనూ కొన్ని హోటళ్ల గురించి వివరణాత్మకమైన సర్వే చేయబడింది. చెన్నైలో 42 మరియు పుదుచ్చేరి లో 40 కలుపుకుని మొత్తం 82 హోటళ్లను సర్వేచేయగా, ఇందులో చెన్నైలో ఆరు (14.1%) మరియు పుదుచ్చేరిలో ఐదు (12.5%) మాత్రమే వాటి మెన్యూలో చిప్పలను ఆహారంగా అందిస్తున్నట్లు గమనించబడింది (పట్టిక 4) మరియు చిత్రాలు (3-6). చెన్నై మరియు పుదుచ్చేరిలో సర్వే చేయబడిన హోటళ్ల జాబితాల యొక్క వివరాలు అనుబంధం-II మరియు అనుబంధం-III లో ఇవ్వబడినవి.

| క్రమ సంఖ్య | సర్వే చేయబడిన హోటళ్ల వివరాలు | చెన్నై | పుదుచ్చేరి |
|---|---|---|---|
| 1 | సర్వే చేయబడిన హోటళ్ల సంఖ్య | 42 | 40 |
| 2 | ఆహార పట్టిక లో ఆహారపుచిప్పలు / గుల్లలు ఉన్న హోటళ్ల సంఖ్య | 6 | 5 |
| 3 | ఆహార పట్టిక లో ఆహారపుచిప్పలు / గుల్లలు లేని హోటళ్ల సంఖ్య | 36 | 35 |
| 4 | ఆహార పట్టిక లో లేని, కానీ ఆసక్తి ఉన్న హోటళ్ల సంఖ్య | 12 | 8 |
| 5 | కొనుగోలు చేయడానికి ఆసక్తి ఉన్న హోటళ్ల సంఖ్య | 18 | 13 |
| 6 | ప్రతినెలకు కొనుగోలు చేసే అంచనా పరిమాణం (కిలోలు) | 525-560 | 80-92 |
| 7 | సగటు పరిమాణం | (తక్కువస్థాయి) 6 సెం.మీ. పరిమాణం | (మంచిస్థాయి) 6.1-9 cm పరిమాణం |
| 8 | కిలోకు ఆకుపచ్చ చిప్పల ధర (కనిష్ట/గరిష్ట/సగటు) | **120/250/185** | **200/300/230** |
| 9 | కిలోకు గుల్లల ధర (సగటు) | 300 | 350 |
| 10 | ప్రస్తుతం సరఫరాలతో సంతృప్తి చెందని హోటళ్లు | 4/6 | 1/5 |
| 11 | చిప్పల మాంసం లో ట్రెండ్ ఉందా | 3/6 అవును | 1/5 |
| 12 | ప్రాధాన్యత కలిగిన రూపం | పెంకుతో | పెంకుతో |
| 13 | వినియోగదారుడి నేపథ్యం | మధ్యతరగతి | విదేశీయులు/ పర్యాటకులు |

## సర్వే చేయబడిన హెూటళ్ల ఫలితాల సారాంశం

గమనించాల్సిన విషయం ఏంటంటే చెన్నైలోని 36 హెూటళ్ళు (86%) మరియు పుదుచ్చేరిలోని 35 హెూటళ్ళు (87.5%) యొక్క ఆహార పట్టికలో చిప్పలు / గుల్లలు ఆహారంగా ఇవ్వబడిలేవు. ఇది 50:50 నిరాశావాద : ఆశావాద పరిస్థితి. ప్రయత్నిస్తే, ఈ హెూటళ్ల ఆహార పట్టికలో వీటిని ప్రవేశపెట్టడానికి అవకాశం ఉంది (ఇది వినియోగదారుల ప్రాధాన్యతపై ఆధారపడి ఉంటుంది). చెన్నైలోని 18 హెూటళ్ళు (37%) మరియు పుదుచ్చేరి లోని 13 హెూటళ్ళు (27%) తమ ఆహార పట్టికలో చేర్చడానికి వీటిమాంసాన్ని కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నాయన్నది వాస్తవం. అయితే వీటికి ఒక స్థిరమైన సరఫరాను ఏర్పాటుచేస్తూ సమర్థవంతంగా మూలధనం ఏర్పాటు చేయాలి అనేది చెప్పుకోదగ్గ సూచన.

## చెన్నై

### పీ. విరిడిస్ వంటకం













## పుదుచ్చేరి

### పీ. విరిడిస్ వంటకం













క్లయింట్ నేపథ్యం చెన్నై
తక్కువ ఆదాయం (8.3%)
మధ్యస్థం (20.8%)
అధికం (16.7%)
పర్యాటకులు (25%)
విదేశీయులు (25%)
ఇతరులు (4.2%)


క్లయింట్ నేపథ్యం పుదుచ్చేరి
భారతీయ పర్యాటకులు (22.7%)
మధ్యస్థం (18.2%)
అధికం (9.1%)
పర్యాటకులు (18.2%)
విదేశీయులు (22.7%)
ఎలైట్ (9.1%)


మొలస్క్‌లు వినియోగించబడ్డాయి
పెర్నా విరిడిస్
క్రాసోస్ట్రియా
డొనాక్స్ క్యు.
విల్లోరిటా సి.
పాఫియా
క్రాసోస్ట్రియా
అనదారా


మొలస్క్‌లు వినియోగించబడ్డాయి
పెర్నా విరిడిస్
క్రాసోస్ట్రియా
డొనాక్స్ క్యు.
విల్లోరిటా సి.
పాఫియా
క్రాసోస్ట్రియా
అనదారా


వినియోగదారుల ప్రాధాన్యత
పెర్నా విరిడిస్
క్రాసోస్ట్రియా
విల్లోరిటా


వినియోగదారుల ప్రాధాన్యత
పెర్నా విరిడిస్
క్రాసోస్ట్రియా
విల్లోరిటా


నాణ్యమైన మస్సెల్స్ కోసం అవకాశం
అవును
కాదు


నాణ్యమైన మస్సెల్స్ కోసం అవకాశం
అవును
కాదు

చెన్నైలోని హోటళ్లలో నెలకుసగటు కొనుగోలు 540 కిలోలుగా, పుదుచ్చేరి హోటళ్లలో దాదాపు 90 కిలోలుగా అంచనా వేయబడింది. ఈ నగరాల్లోని వినియోగదారుల ప్రాధాన్యత ప్రధాన కారణంగా ఉంది. చెన్నైలో చిప్పల యొక్క సగటు పరిమాణం 6 సెం.మీ., పుదుచ్చేరిలోఇది 6–9 సెం.మీ.గా గమనించబడింది. చెన్నైలోని హోటళ్లు ఆకుపచ్చ గుల్లలని సగటు ధర కిలో కు రూ. 185 కు, పుదుచ్చేరిలో కిలో కు రూ. 230 కు కొనుగోలు చేస్తారు. ఆల్చిప్పల విషయంలో, చెన్నైలో కిలో ధర రూ. 300/– నుండి పుదుచ్చేరిలో రూ. 350 వరకు ఉంటుంది. చెన్నైలోని 5/6 హోటళ్లు మరియు పుదుచ్చేరిలోని 4/5 హోటళ్లు చిప్పలు / గుల్లల సరఫరాతో సంతృప్తికర0గా లేవు.

రెండు ప్రదేశాల హోటళ్లలో చిప్పలు / గుల్లలు పెంకుతో ఉంటేనే ఇష్టపడుతున్నారు. రెండురాష్ట్రాల లోని ఈ హోటళ్లకు విచ్చేసే చాలా మంది విదేశీ కస్టమర్లు 22 శాతం మరియు మధ్యతరగతి ఆదాయ పర్యాటకులు (22 శాతం). అధిక ఆదాయం కలిగిన కస్టమర్లు దాదాపు 17 శాతం మంది చెన్నైలోను మరియు 10 శాతం మంది పుదుచ్చేరిలోను వీటిని తినడానికి హోటళ్లను సందర్శిస్తున్నారు.

చెన్నై మరియు పుదుచ్చేరిలో చిప్పలు / గుల్లలకు ఉన్న మార్కెట్ గిరాకీ యొక్క అంచనా పట్టికలో ఇవ్వబడింది.

| వివరాలు | చెన్నై | పుదుచ్చేరి | మొత్తం |
|---|---|---|---|
| తమ ఆహార పట్టిక లో చిప్పలు / గుల్లలను కలిగి ఉన్న హోటళ్ల సంఖ్య | 6 | 5 | 11 |
| తమ ఆహార పట్టిక లో చిప్పలు / గుల్లలను కలిగిఉండటానికి ఆసక్తి ఉన్న హోటళ్ల సంఖ్య | 12 | 8 | 20 |
| మొత్తం సంఖ్య (సామర్థ్యంకల కొనుగోలుదారులు) | 18 | 13 | 31 |
| హోటల్‌కు నెలకు సగటున కొనుగోలు చేసిన చిప్పలు / గుల్లల పరిమాణం (అంచనా) | 540కేజీలు | 90కేజీలు | 630 |
| నెలకు అవసర మైన చిప్పలు / గుల్లల మొత్తం పరిమాణం | (18*540) 9,7203కేజీలు | (13*90)= 1170కేజీలు | |
| చెన్నై మరియు పుదుచ్చేరి రెండింటికీ నెలకు చిప్పలు/గుల్లలకు అంచనా వేయబడిన మార్కెట్ సామర్థ్యం | 10,890కేజీలు | | |
| చెన్నై మరియు పుదుచ్చేరి రెండింటికీ సంవత్సరానికి చిప్పలు / గుల్లలకు అంచనా వేయబడిన మార్కెట్ సామర్థ్యం (డిమాండ్) | 10.89టన్నులు*12నెలలు = 131టన్నులు | | |
| చిప్పలు మరియు గుల్లల మార్కెట్ గిరాకీ (అంచనా) | చిప్పలు 73 టన్నులు మరియు గుల్లల 58 టన్నులు | | |

చిప్పలు / గుల్లలు యొక్క మొత్తం మార్కెట్ సామర్థ్యం సంవత్సరానికి 131 టన్నులుగా ఉందని పట్టిక నుండి చూడవచ్చు. ఇందులో, చిప్పల శాతం 73 టన్నులు (55%) మరియు మిగిలింది గుల్లల యొక్క (45%) శాతంగా అంచనా వేయబడింది. దీన్ని బట్టి వీటి వినియోగం వల్లకలిగే ప్రయోజనాలపై అవగాహన పెంచడం ద్వారా భవిష్యత్తులో వీటి యొక్క ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింతగా పెంచే అవకాశం ఉందని చెప్పవచ్చు.

బయటి మార్కెట్ల గిరాకీని బట్టి బెంగళూరు మార్కెట్కు దాదాపు 10 టన్నుల చిప్పల మాంసం (సుమారు రూ. 20 లక్షల విలువ) మరియు కేరళ మార్కెట్లకు దాదాపు 30 టన్నుల గుల్లల మాంసం (రూ. 55.5 లక్షల విలువ) సంవత్సరానికి వర్తకం చేయబడుతుంది. వీటిని కోవళం, పులికాట్మ మరియు ఎన్నూ ప్రదేశాల నుండి సరఫరా చేయబడతాయి. హేచరీ పరిశ్రమలు (బ్రూడ్ స్టాక్ నిర్వాహణ మరియు ఫీడ్ ఫార్ములేషన్ల కోసం) సంవత్సరానికి దాదాపు 30 టన్నుల చిప్పల / గుల్లల మాంసం కోసం గిరాకీ ఉందనికూడా గమనించబడింది. దీని నుండి దాదాపు రూ. 50 నుండి 55 లక్షల దిగుబడి వస్తుంది.

ఈ విధంగా చిప్పలు మరియు గుల్లలతో కూడిన మాంసం కోసం మొత్తం గిరాకీ 201 టన్నులుగా అంచనా వేయబడింది. ఇందులో 113 టన్నుల చిప్పల మాంసం మరియు 88 టన్నుల గుల్లల మాంసం ఉన్నాయి. చిట్టచివరి రిటైల్ మార్కెట్ స్థాయిలలో వీటి అంచనా విలువ రూ. 5.02 కోట్లుగా ఉంటూ, ఇందులో రూ. 3.39 కోట్లు చిప్పలకు మరియు 1.63 కోట్లు గుల్లలకు ఆపాదించబడింది. ఈ అధ్యయనం యొక్క సానుకూల అంశం ఏమిటంటే చిప్పలు / గుల్లలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రదర్శన, ప్రాసెసింగ్, ప్యాకింగ్, ప్రకటనలు మరియు మరిన్ని అవగాహన ప్రచారాలలో మెరుగుదల ఉంటే ఆదాయాలు మరింత పెరిగే అవకాశం ఉంది. ఇటువంటి చర్య దేశ పోషక భద్రతను నిర్ధారించడంతో పాటు తీరప్రాంత జనాభా జీవనోపాధి భద్రతను కూడా ప్రోత్సహిస్తుంది.

బైవాల్వ్ సాగు రైతుల ఆదాయాన్ని మరియు దేశ ఆర్థిక వ్యవస్థను గణనీయంగా పెంచే సామర్థ్యం కలిగి ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో, బయటి మార్కెట్లలో పెరుగుతున్న గుల్లలు (oysters) మరియు చిప్పలు/ (mussels) డిమాండ్ బైవాల్వ్ సాగు లాభదాయకతను ప్రతిబింబిస్తోంది, ప్రస్తుతం ఇది సంవత్సరానికి అనేక కోట్ల రూపాయల విలువను సంతరించుకుంది. మెరుగైన ప్రాసెసింగ్, ప్యాకేజింగ్ మరియు మార్కెటింగ్ విధానాలను అనుసరించడం ద్వారా రైతులు అధిక ఆదాయాన్ని పొందగలరు, తద్వారా బైవాల్వ్ ఉత్పత్తులు వినియోగదారులకు మరింత ఆకర్షణీయంగా మారతాయి. జాతీయ స్థాయిలో, బైవాల్వ్ సాగు విదేశీ మారకద్రవ్య ఆదాయాన్ని పెంచడమే కాకుండా తీర ప్రాంత సమాజాల జీవనోపాధిని బలోపేతం చేస్తుంది. పోషకపరంగా, మస్సెల్‌లు మరియు సిప్పీలు ప్రోటీన్లు, ఖనిజాలు మరియు ఓమెగా-3 ఫ్యాటీ ఆమ్లాల్లో సమృద్ధిగా ఉండి, ఆహార భద్రతను నిర్ధారించడంలో మరియు ప్రజా ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. సముద్రశైవలాలు (seaweed) మరియు చేపల సాగుతో (finfish farming) బైవాల్వ్‌లను సమీకరించడం వనరుల వినియోగ సామర్థ్యాన్ని పెంచి పర్యావరణ ప్రభావాలను తగ్గిస్తూ, స్థిరమైన ఉత్పత్తి నమూనాను ప్రోత్సహిస్తుంది. కాబట్టి, ఆంధ్రప్రదేశ్‌లో బైవాల్వ్ సాగును విస్తరించడం గ్రామీణ జీవనోపాధిని మెరుగుపరచడంలో, పోషక భద్రతను పెంపొందించడంలో మరియు రాష్ట్ర సముద్ర కర్షక ఆదాయాన్ని గణనీయంగా పెంపొందించడంలో సహకరిస్తుంది.



చెన్నైలోని హోటళ్ళు మరియు రిసార్టులలో వడ్డించే బైవాల్వ్ వంటకాలు

# ఆంధ్రప్రదేశ్‌లో గ్రీన్ మస్సెల్ (ఆకుపచ్చ చిప్పల) సాగుకు అనుకూలమైన అంశాలు

జాస్మిన్ ఎఫ్., విద్య ఆర్., ఇందిర దివిపాల, జో కే. కిజాకుడన్, రవి కె. అవధానుల, సురేష్ కుమార్ పి., సురేష్ ఆర్. డి., దీక్షిత్ కుమార్ పి. ఎస్.

## పొడవైన తీరప్రాంతం

ఆంధ్ర ప్రదేశ్ సుమారు 1054 కిలోమీటర్ల, తీరప్రాంతంతో శోభాయమానంగా వెలుగొందుతోంది. విస్తృతమైన ఈ తీరప్రాంతం ఉత్తరాన శ్రీకాకుళం నుండి దక్షిణాన నెల్లూరు వరకు విస్తరించి భారతరాష్ట్రాలలో రెండవ పొడవైన తీరప్రాంతంగా నమోదయింది. వివిధరకాల మంచినీటి, నదీముఖ మరియు సముద్ర పర్యావరణ వ్యవస్థలను కలిగి ఉన్న ఈ ప్రాంతంలో తీరానికి దగ్గరగా లేదా దూరంగా చేసే పీ. విరిడిస్ (ఆకుపచ్చ చిప్పల) సాగు, ముఖ్యంగా పెర్న విరిడిస్ జాతి యొక్క పెంపకం ఎంతో ప్రోత్సాహకరంగా ఉంది. ఏటవాలుగా ఉండే ఒడ్డు కలిగిన ప్రదేశాలలో పెరిగే ఈ ఆహారపు చిప్ప నిస్సార తీరప్రాంత జలాల్లో వృద్ధి చెందుతుంది. స్థానిక పర్యావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగుప్రదేశాలను ఎంపికచేసుకునే వెసులుబాటు ఉన్న ఈ తీరప్రాంతాలలో సాగుచేసుకోవడం చాలా సులభం, ఇది చిన్న స్థాయిలో సాంప్రదాయ మత్స్యపద్ధతులు పాటించేవారికైనా లేదా పెద్దస్థాయిలో వాణిజ్యపరమైన ఆక్వాకల్చర్ చేసే వ్యక్తులకైనా ఎంతో అనువైనది.

## నీటి అనుకూలత

ఆంధ్రప్రదేశ్ తీరంలో చాలావరకు నీటి నాణ్యత విలువలు ఈ చిప్పల సాగుకు సహజంగా అనుకూలంగా ఉంటుంది. లవణీయత స్థాయిలు సాధారణంగా 27 – 35 పిపిటి, 26%–32 °C మధ్య ఉష్ణోగ్రత పరిస్థితులు వీటి యొక్క పెరుగుదల మరియు మనుగడకు సరైనవిగా చెప్పవచ్చు. ఇవి ఏడాది పొడవునా ఆంధ్రప్రదేశ్‌లోని సముద్రజలాల్లో సాధారణంగా గమనించబడతాయి. అదనంగా, సహజంగా ఉండే ప్లవకాల (ప్లాంక్టన్) శాతం ఎక్కువగా ఉన్నందున నదీముఖ జలాలు మరియు నీటిఎద్దడి ఎక్కువగా ఉండే ప్రాంతాలలో ఫిల్టర్ ఫీడింగ్ ద్వారా ప్లవకాలని ఆహారంగా తీసుకునే చిప్పల యొక్క మనుగడ ఎక్కువగానే ఉంటుంది. ఇటువంటి సరైన పర్యావరణ పారామితులు సమిష్టిగా పనిచేయడం వలన ఈ ఆకుపచ్చ చిప్పలలో వేగవంతమైన వృద్ధిరేట్లు, అధిక మనుగడ మరియు మెరుగైన మాంసం లభించే అవకాశం ఎంతైనా ఎక్కువ.

## అనుకూల ప్రదేశాల గుర్తింపు

పరిశోధనా సంస్థలు నిర్వహించిన క్షేత్రసర్వేలు మరియు సాగు యొక్క తొలి అధ్యయనాల ఆధారంగా పీ. విరిడిస్ (ఆకుపచ్చ చిప్పల) సాగుకి విశాఖపట్నం తీరం, కాకినాడ, ఉప్పాడ, భీమునిపట్నం మరియు పుడిమడకలను మంచి ప్రదేశాలుగా గుర్తించాయి. తక్కువ అలలతాకిడి, మంచి నీటి నాణ్యత మరియు కొన్ని ప్రదేశాలలో సహజంగా ఏర్పడే రాతి లేదా బల్ల పరుపు అధస్తలాన్ని కలిగి ఉండడం వలన (పీ. విరిడిస్) ఆకుపచ్చ చిప్పల యొక్క విత్తనాలు అతుక్కోవడానికి అనువైన ప్రాంతాలుగా వీటిని

చెప్పవచ్చు. సహజ ఉపరితలాలు లేనిచోట, తాడు లేదా తెప్పలను (రాఫ్ట్) వేలాడదీసి సాగువ్యవస్థల విస్తరణ చేస్తారు. ఈ ప్రాంతాలలో స్థానిక మత్స్యకారులకు అందుబాటులో ఉంటూ మత్స్యకార గ్రామాలు లేదా ల్యాండింగ్ సెంటర్లకు దగ్గరగా ఉండడం వలన పంట కోత యొక్క నిర్వహణ, ఇంకా రవాణా తేలికగా చేసుకోవచ్చు.




**ఆంధ్రప్రదేశ్‌లో పీ. విరిడిస్ (ఆకుపచ్చ చిప్పల) సాగుకు అనుకూలమైన ప్రదేశాల టెక్నాలజీ లభ్యత**

కేంద్ర సముద్ర మత్స్య పరిశోధనా సంస్థ (CMFRI) భారతదేశంలో ఆకుపచ్చ చిప్పల సాగు యొక్క సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసి ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషించింది. పగ్గాల ద్వారా, తెప్పలద్వారా మరియు స్పాట్ (విత్తనాలు) సేకరణ పద్ధతులు వంటివి శాస్త్రీయంగా అభివృద్ధి చేసి క్షేత్రస్థాయిలలో విజయవంతంగా ప్రదర్శించబడ్డాయి. ఈ సాంకేతికత తక్కువ ఖర్చుతో సులభంగా మరియు అనుకున్న స్థాయికి పెంచుకునే విధంగా ఉండడం వలన సాంప్రదాయ మత్స్యకారులు మరియు మహిళల స్వయం సహాయక బృందాలు (SHG లు) స్వీకరించడానికి ఎంతగానో అనువైనది. ఆంధ్రప్రదేశ్లో CMFRI యొక్క విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం ఈ పరిజ్ఞానాన్ని వినియోగదారులకు బదిలీ చేయడానికి ఫీల్డ్ ట్రయల్స్ మరియు శిక్షణా కార్యక్రమాలను ప్రారంభించింది. ఇవి సహజమైన ప్లవకాలపై ఆధారపడే తత్త్వం కలిగి ఉండడం వలన ఆహారపు నియమాలు లేకపోవడం, అతి తక్కువ మౌలిక సదుపాయాలతో ఆర్థికంగా సులభంగా ఉండడం వలన ఈ సాంకేతికత పర్యావరణ స్థిరమైన ఎంపికగా చెప్పవచ్చు.

## మార్కెటింగ్ మరియు సరఫరా

ఆకుపచ్చ చిప్పలలో అధిక మాంసకృత్తులు, జింక్, ఐరన్ వంటి ముఖ్యమైన ఖనిజాలు, ఒమేగా –3 కొవ్వు ఆమ్లాల వంటి పోషక విలువల కారణంగా దేశీయ మరియు ఎగుమతి మార్కెట్లలో వీటికి మంచి గిరాకీ ఉన్నట్లు తెలుస్తోంది. అనేక వంటకాలలో కూడా రుచికరమైన వస్తువుగా వీటిని భావిస్తారు.

ప్రస్తుతానికి ఆంధ్రప్రదేశ్లోని వీటి యొక్క గిరాకీ తక్కువే. అయితే వీటిపోషక విలువ గురించి అవగాహన ద్వారా గిరాకీని పెంచవచ్చు. పొరుగు రాష్ట్రాలైన కేరళ, కర్ణాటక, గోవా, మహారాష్ట్ర, మరియు తమిళనాడులో స్థిరమైన వ్యాపారం కలిగి విపరీతమైన గిరాకీ ఉన్నప్పటికీ కొన్నిసార్లు వీటి యొక్క కొరతవలన వేరేప్రదేశాల నుండి కొనుగోలు చేసి తెప్పించే సందర్భాలు కూడా ఉంటున్నాయి. ఆతిథ్య వసతిగృహాలలో, ఇళ్లల్లో వీటిని సర్వసాధారణంగా ఉపయోగిస్తారు. దేశీయ మూలం కలిగిన సముద్ర ఉత్పత్తులకు గిరాకీ ఎక్కువగా ఉన్న థాయిలాండ్, మలేషియా మరియు సింగపూర్ లాంటి ఆగ్నేయ ఆసియా దేశాలలో, ఇంకా మధ్య ప్రాచాత్య దేశాలలో కూడా వీటికి గణనీయమైన ఎగుమతి సామర్థ్యం ఉంది. ఈ చిప్పలను సరైన విధంగా ప్రాసెస్ చేస్తే ప్రదేశాలలో చెన్నైరేవు ఒక ప్రధాన ఆశ్రయంగా పనిచేస్తోంది. సరైన నిర్వహణ, కోల్డ్ చైన్ మౌలిక సదుపాయాలు మరియు అదనపు విలువల జోడింపు (మాంసం వెలికితీత మరియు ఐ.క్యూ.ఎఫ్. ప్యాకింగ్) వంటి కార్యాచరణలు అమలుపరచడం వలన ఆంధ్రప్రదేశ్లోని ఆకుపచ్చ చిప్పల సాగు లాభదాయకంగా ఉండి ప్రాంతీయ మరియు అంతర్జాతీయ మార్కెట్లలో సమర్థవంతంగా ఉంటూ తీరప్రాంత మత్స్యరైతులకు ఆదాయం మరియు స్థిరత్వాన్ని పెంచగలదు.

పోషక విలువలు కలిగి ఉండడమే కాకుండా పెంకు కలిగిన జీవులు – ముఖ్యంగా ఆకుపచ్చచిప్పలు (పెర్నావిరిడిస్), బెందలు (మెరెట్రిక్స్), మరియు ఆహారపుగుల్లలు (క్రాసోస్ట్రియా) – అలంకారం మరియు వాణిజ్య సామర్థ్యాన్ని కలిగిఉంటాయి. భారతదేశంలో ముఖ్యంగా కేరళ, కర్ణాటక, మరియు ఆంధ్రప్రదేశ్ తీరాలలో, కుటీర పరిశ్రమలు మరియు స్వయంసహాయక బృందాలు శక్తివంతమైన ఆధారిత హస్తకళారంగాలను వీటిద్వారా అభివృద్ధి చేశాయి. పాలిష్ మరియు ప్రాసెస్ చేసిన గుండ్లు చెవిపోగులు, పెండెంట్లు మరియు గాజులు వంటి ఆభరణాల వస్తువులుగా, అలాగే ఫోటో ఫ్రేములు, వాల్ హ్యాంగింగ్లు, అద్దాల ఫ్రేములు, వీటిని ఎంతో నైపుణ్యంతో తీర్చిదిద్దుతారు. ఇది చేతివృత్తులపై ఆధారపడే తీర ప్రాంతమహిళలకు ప్రత్యామ్నాయ జీవనోపాధిగా తయారవడమే కాకుండా జీవనోపాధిలో వైవిధ్యీకరణ, వ్యర్థాల నుండి సంపదలను సృష్టించే ప్రయత్నాలలో CMFRI యొక్క ప్రోత్సాహక కార్యక్రమాలలో భాగంగా కూడా ఉంటోంది.



అద్దాలఫ్రేమ్‌లు



అలంకార నమూనా
(Source: Pattnaik P., ICAR-CMFRI)



ఆభరణాలు

అంతర్జాతీయంగా, ముఖ్యంగా ఆగ్నేయాసియా మరియు పసిఫిక్ దీవులలో పెంకుగల జీవులలో ముఖ్యంగా క్రాసోస్ట్రియా ఆయిస్టర్స్ (గుల్లల) నుండి వచ్చే మదర్-ఆఫ్-పెర్ల్ వంటి సహజమైన మెరుపు కలిగిన వస్తువులు, టేబుల్వేర్, గోడపలకలు మరియు డిజైనర్ కళాఖండాలు, ఇంటీరియర్స్ కోసం ఉపయోగిస్తారు. వీటి బయోమాస్ యొక్క పూర్తి వినియోగం అంటే మాంసం మరియు పెంకు, వ్యర్థాలు కలిగించని పర్యావరణ సుస్థిరతను పెంచి మత్స్య వ్యవస్థకు విలువను జోడిస్తుంది.

ఏదేమైనా, అలంకారపరంగా వీటికి గిరాకీ పెరిగే కొద్దీ బాధ్యతాయుతమైన కొనుగోళ్లు ప్రోత్సహించడం, మితిమీరిన పంటకోతను నివారించడం చాలా అవసరం. ఆలా చేయని పక్షాన నదీముఖ పర్యావరణ వ్యవస్థలు దెబ్బతినవచ్చు. ఒక క్రమపద్ధతిలో చేసే గుల్లల మరియు ఆకుపచ్చ చిప్పల సాగు అనేది సేకరణ పరిరక్షణ అంశాలని మరియు వనరుల యొక్క సరియైన నిర్వహణని దృష్టిలో ఉంచుకునిసాగాలి.

### జీవనోపాధి అవకాశం మరియు సుస్థిరత

చిప్పలసాగు తీరప్రాంత వర్గాలకు, ముఖ్యంగా మహిళలు మరియు అట్టడుగు మత్స్యకారులకు ఒక నమ్మకమైన, స్థిరమైన జీవనోపాధి ఎంపికను అందిస్తుంది. తక్కువ పెట్టుబడి, చిన్నపాటిసాగు, 4-6 నెలల కాలవ్యవధి, కనీస నిర్వహణ, అనే అంశాలు మత్స్య సంపదను పొందే ప్రత్యామ్నాయ మార్గాలుగా వ్యవహరిస్తాయి. చిప్పల సాగును భూయాజమాన్యం లేని ప్రదేశాలలోనూ, వేరే వ్యవస్థలకు అనుసంధానపరుస్తూ నిశ్చింతగా చేసుకోవచ్చు. అంతేకాకుండా, పోషకాలు అధికంగా కలిగి, ప్లవకాలనే ఆహారంగా తీసుకునే వీటియొక్క సాగు నీటినాణ్యతను మెరుగుపరచి పర్యావరణ ప్రయోజనకరంగా ఉంటాయి. గుంపులుగా చేసినప్పుడు ఈ వ్యవస్థలు ఆర్థిక సాధికారతను, మెరుగైన పోషకాహార భద్రతను పొందుపరిచే మార్గంగా కనిపిస్తుంది.

### పరిష్కరించాల్సిన సవాళ్లు

### సాగు ప్రదేశం యొక్క అనుకూలత

ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతం అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉన్నప్పటికీ, ఆకుపచ్చ చిప్పల సాగుకు అన్నిప్రదేశాలు అనుకూలంగా లేవు. బలమైన అలలతాకిడి, కాలానుగుణంగా పేరుకుపోయి మలినాలు, పట్టణ లేదా పారిశ్రామిక కాలుష్యపు వ్యర్థాలు లాంటి కారణాలవలన కొన్ని ప్రదేశాలు ప్రభావితం అయ్యి సాగు యొక్క విజయానికి ఆటంకం కలిగిస్తాయి. లవణీయత, నీటితరంగాల వేగం, నీటి చిక్కదనం మరియు లోతు వంటి పర్యావరణ పారామితుల శాస్త్రీయ అంచనా ద్వారా ఒక సుస్థిరమైన ప్రదేశాన్ని సాగుకు ఎంచాలి. పంట నష్టాన్ని నివారించడానికి, స్థిరత్వాన్ని నిర్ధారించడానికి ముందుగా పైలట్-స్కేల్ ట్రయల్స్ నిర్వహించడం చాలా అవసరం.

### విత్తన లభ్యత

చిప్పలసాగులో నాణ్యమైన అంకురాల (స్పాట్) లభ్యత ఒక కీలకమైన అంశం. ప్రస్తుతం భారతదేశంలోని చాలా చోట్ల మొలకెత్తే కాలంలో సహజంగా లభించే స్పాట్‌ను సేకరించడమే రివాజుగా ఉంది. అయితే ఇది ఎల్లప్పుడూ ఒకే రకంగా ఉండటంలేదు. దీన్ని అధిగమించడానికి, హేచరీ-ఆధారిత విత్తన ఉత్పత్తి యొక్క సాంకేతిక పరిజ్ఞానాలు, స్పాట్ కలెక్టర్, కృత్రిమ ఉపరితలాలు వంటి సేకరణ పరికరాల అవసరం ఎంతైనా ఉంది. చిప్పల హేచరీలను స్థాపించడం లేదా ఆంధ్రప్రదేశ్ తీరం వెంబడి మొలకెత్తే విత్తనాల లభ్యతను పర్యవేక్షించడం లాంటి కార్యకలాపాలు, ఏడాది పొడవునా జరిపే విత్తన సరఫరా మరియు స్థిరమైన వ్యవసాయ కార్యకలాపాలను నెలకొల్పడంలో సహాయపతాయి.

### శిక్షణ మరియు అవగాహన

భారతదేశంలోని కేరళ వంటి ప్రాంతాలలో చిప్పల సాగు నిరూపితమైనప్పటికీ, ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులలో మాత్రం అవగాహన స్థాయిలు తక్కువగానే ఉన్నాయని చెప్పవచ్చు. కొత్త పద్దతులు ప్రయత్నించడానికి వెనుకాడడం వలనో, లేదా అవగాహనారాహిత్యం వల్లనో చాలామందికి వీటి యొక్క సాగు పద్ధతులు తెలియవు. మత్స్యకార రైతాంగంలో నిర్వహణ సామర్థ్యం పెంచే తరగతులు, ఆన్-ఫార్మ్ ప్రదర్శనలు మరియు విజయవంతమైన సాగు వ్యవస్థల సందర్శనల ద్వారా ఈ అవగాహను పెంచవచ్చు. శిక్షణా

కార్యక్రమాలలో పంటకోతను ఎలా నిర్వహించాలి, అదనపు విలువలను మన పంటకు ఎలా జోడించి ఉత్పత్తి యొక్క విలువను ఎలా పెంచాలి, పరిశుభ్రత మరియు ప్రాథమికంగా ఎటువంటి వివరాలును నమోదు చేసుకోవాలి అనే అంశాలు ఉంటాయి.

### అధికారిక నియంత్రణ ఆమోదాలు

తీర ప్రాంతజలాల్లో ఆకుపచ్చ చిప్పల సాగుని వాణిజ్యస్థాయిలో అమలు చేసినప్పుడు తీరప్రాంత నిర్వహణా అధికారులు (CZMA) లేదా మత్స్య విభాగాల నుండి అనుమతులు అవసరం కావచ్చు. చట్టపరమైన నిబంధనలు తెలియక రైతులు తరచుగా అధికారిక జాప్యాలను ఎదుర్కొంటూ ఉంటారు. రెగ్యులేటరీ ప్రక్రియను క్రమబద్ధీకరించడం, వన్–స్టాప్ సర్వీస్ సెంటర్లు లేదా కమ్యూనిటీ ఎక్స్టెన్షన్ కర్మచారుల ద్వారా మార్గదర్శకత్వాన్ని అందించాల్సిన అవసరం చాలా ఉంది. PMMSY (ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన) వంటి కేంద్ర పథకాల క్రింద సబ్సిడీలు, భీమా మరియు సంస్థాగత క్రెడిట్ లాంటవి అందించడం ద్వారా ఆకుపచ్చ చిప్పలని సాగుచేసే రంగానికి మద్దతు లభిస్తుంది.

# ఏకీకృత పోషక జీవనాధార సముద్ర ఉత్పత్తి విధానాలు (ఇంటిగ్రేటెడ్ మల్టీ-ట్రోఫిక్ ఆక్వాకల్చర్ సిస్టమ్స్)

జో కే. కిజాకుడన్, గీతా శశికుమార్, రాజు బైత, జయశ్రీ లోకా, నరసింహులు సాధు, సతీష్ కుమార్ ఎమ్., చిన్ని బాబు బి., రామా రావు సి. హెచ్., లింగరాజు డి., జగ్గన్న డి.

## ఇంటిగ్రేటెడ్ మల్టీ-ట్రోఫిక్ ఆక్వాకల్చర్ సిస్టమ్స్ (IMTA)

ప్రపంచవ్యాప్తంగా ఈ రంగంలో నాటకీయ విస్తరణ కారణంగా ఆక్వాకల్చర్ ఉత్పత్తి క్రమంగా పెరిగింది. గత మూడు దశాబ్దాలలో ఉత్పత్తి 1983లో 6.2 మిలియన్ టన్నుల నుండి 2013లో 70.2 మిలియన్ టన్నులకు పెరిగింది (FAO, 2015). ఆక్వాకల్చర్ క్యాప్చర్ ఫిషరీస్ నుండి సరఫరాలను అధిగమించింది మరియు 2013లో ప్రపంచ చేపల ఉత్పత్తికి దాదాపు 51% దోహదపడింది. రొయ్యలు, సాల్మన్, బివాల్వ్స్, టిలాపియా మరియు క్యాట్ ఫిష్ వంటి వ్యవసాయ-ఉత్పత్తి జల సమూహాల వాణిజ్యీకరణ కారణంగా ఈ విజయం ప్రధానంగా సాధ్యమైంది. దేశీయ ఉత్పత్తి కోసం ఉద్దేశించిన ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ ద్వారా కొన్ని తక్కువ-విలువైన మంచినీటి జాతుల గణనీయమైన ఉత్పత్తి నుండి ప్రయోజనం పొందింది. సముద్ర ఆక్వాకల్చర్ పరిశ్రమలో ఈ పెరుగుదల, ఆక్వాకల్చర్ వ్యర్థాల నుండి పర్యావరణ ప్రభావాల గురించి అనేక భయాలను కలిగించింది. బోనులలో ఇంటెన్సివ్ ఫిష్ పెంపకం వల్ల మిగిలిపోయిన ఆహారం, మలం మరియు విసర్జన ఉత్పత్తుల నుండి వ్యవసాయ స్థలానికి గణనీయమైన మొత్తంలో పోషకాలు విడుదలవుతాయి. వ్యవసాయ వ్యర్థాల నుండి వచ్చే ఈ జీవక్రియ వ్యర్థాలు, ముఖ్యంగా అమ్మోనియా, పొలంలో పోషకాలు పెరగడానికి మరియు స్థానికీకరించిన యూట్రోఫికేషన్కు దోహదం చేస్తాయి. ఆక్వాకల్చర్ పరిశ్రమ యొక్క స్థిరమైన అభివృద్ధికి ప్రధాన సవాళ్లలో ఒకటి దాని విస్తరణతో పాటు పర్యావరణ క్షీణతను తగ్గించడం. ఆక్వాకల్చర్ ఉత్పత్తిలో ఎక్కువ భాగం విస్తృతమైన మరియు పాక్షిక-ఇంటెన్సివ్ వ్యవసాయ వ్యవస్థల నుండి ఉద్భవించినప్పటికీ, సముద్ర మాంసాహార మేత జాతుల ఇంటెన్సివ్ సాగులో ఇటీవలి పెరుగుదల పర్యావరణ సమస్యలతో ముడిపడి ఉంది. సముద్ర సాగులో వ్యర్థాలను ఉత్పత్తి చేసే (ఫెడ్) మరియు శుభ్రపరిచే (వెలికితీసే) జీవులను సమగ్రపరచడం స్థిరమైన సముద్ర సాగుకు ఆచరణాత్మక సాంకేతికత. సమతుల్య సమగ్ర వ్యవస్థలో, ఆక్వాకల్చర్ వ్యర్థాలను వాణిజ్య పంటలుగా మార్చవచ్చు మరియు నీటి నాణ్యతను పునరుద్ధరించవచ్చు.

## ఇంటిగ్రేటెడ్ మల్టీ-ట్రోఫిక్ ఆక్వాకల్చర్ (IMTA) భావన

నియోరి మరియు ఇతరులు, (2004) బారింగ్టన్ మరియు ఇతరులు (2009) మరియు ఏంజెల్ మరియు ఫ్రీమాన్ (2009) లలో వివరించిన ఇంటిగ్రేటెడ్ ఆక్వాకల్చర్ వ్యవస్థలు మరియు భారతదేశంలోని కేస్ స్టడీస్ క్లుప్తంగా క్రింద ఇవ్వబడ్డాయి.

అనేక మోనోకల్చర్ (ఒకే జాతి చేపల) వ్యవసాయ వ్యవస్థలలో, ఫెడ్-ఆక్వాకల్చర్ జాతులు మరియు సేంద్రీయ/అకర్బన వెలికితీత ఆక్వాకల్చర్ జాతులు (బివాల్వ్స్, శాకాహార చేపలు మరియు జల మొక్కలు) వేర్వేరు భౌగోళిక ప్రదేశాలలో స్వతంత్రంగా సాగు చేయబడతాయి, ఫలితంగా పర్యావరణ ప్రక్రియలలో స్పష్టమైన మార్పు వస్తుంది. ఇంటిగ్రేటెడ్ మల్టీ-ట్రోఫిక్ ఆక్వాకల్చర్

